

# విజయభాను





విశాఖపట్నం, బుధవారం 12-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 03 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# మృత్యు దారి

- కొండగట్టు ఘాట్‌రోడ్‌లో ఘోర రోడ్డుప్రమాదం
- ఆర్టీసీ బస్సు బోల్తా .. 52 మంది మృతి
- మృతుల్లో 25 మంది మహిళలు, ఏడుగురు చిన్నారులు
- ఆర్తనాదాలతో మిన్నంటిన ప్రాంతం
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- క్షతగాత్రులకు అదిస్తున్న చికిత్స
- శోకసంద్రంగా మారిన కొండగట్టు
- సంఘటనా స్థలికి చేరుకున్న అధికారులు
- ఘటనపై గవర్నర్, సీఎంల దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం





కొండగట్టు: జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద పెను విషాదం చోటుచేసుకుంది. సుమారు 88 మందితో వెళ్తున్న ఆర్టీసీ బస్సు కొండగట్టు ఘాట్ రోడ్డులోని చివరి మూల మలుపు వద్ద అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 52 మంది మృతిచెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. తీవ్రంగా గాయాలపాలైన ఎనిమిది తరువాయి 2లో..

## ప్రమాద ఘటనపై సీఎం బాబు దిగ్భ్రాంతి

అమరావతి: కొండగట్టు బస్సు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం ప్రకటించారు. ఇంత భారీ సంఖ్యలో ప్రజలు చనిపోవడం బాధ కలిగిస్తోందని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ కొండగట్టు ఘాట్ రోడ్‌లో తీవ్రమైన రోడ్డుప్రమాదం జరిగిందన్నారు. బస్సు అదుపు తప్పి బోల్తా పడి.. పెద్ద సంఖ్యలో భక్తులు చనిపోవడం బాధాకరమఅన్నారు.



# ప్రతీ ఇంటికీ నవరత్నాలను చేర్చాలి..

ఎన్నికలకు సర్వం సిద్ధంకండి

ప్రజా సమస్యలు గుర్తించాలి...

విస్తృత స్థాయి సమావేశంలో జగన్ దిశా నిర్దేశం



విశాఖపట్నం: ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. ప్రస్తుతం విశాఖపట్నంలో పర్యటిస్తున్న జననేత పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాచరణపై నియోజకవర్గ సమన్వయకర్తలకు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు దిశానిర్దేశం చేశారు. మరో నాలుగు నుంచి ఐదు నెలల్లో ఎన్నికలు జరుగబోతున్నాయనే సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో.. జనవరి నాటికి సర్వం సిద్ధంగా ఉండాలని జగన్ పిలుపునిచ్చారు. పాదయాత్ర కొనసాగుతుండగానే నియోజకవర్గాలు, బూత్‌ల వారీగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

**ప్రజా సమస్యలు గుర్తించాలి...**

ప్రతీ నియోజకవర్గ సమన్వయకర్త.. ప్రతిరోజూ రెండు బూత్‌లలో పర్యటించి గడగడపనూ సందర్శించాలని జగన్ పేర్కొన్నారు. సెప్టెంబరు 17 నుంచి బూత్‌ల వారీగా కార్యక్రమాలు జరపాలని పిలుపునిచ్చారు. వారానికి ఐదు రోజుల పాటు కార్యకర్తలు ఆయా కుటుం బాలతో మమేకం కావాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమాల్లో తరువాయి 7లో..

# జనసేన తొలి అభ్యర్థి పి. బాలకృష్ణ

## ప్రకటించిన పవన్ కల్యాణ్



హైదరాబాద్: తెలంగాణలో ఇప్పటికే ఎన్నికల వేడి మొదలు కాగా, ఆంధ్రప్రదేశ్‌లోనూ నెమ్మదిగా రాజుకుంటోంది. ఈ నేపథ్యంలో తమ పార్టీ తరపు నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పోటీ చేసే తొలి అభ్యర్థిని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటిం చారు. మంగళవారం హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పవన్ కల్యాణ్ సమక్షంలో పితాని బాలకృష్ణ తది తరులు జనసేనలో చేరారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ తరపు నుంచి బి-ఫారం అందుకునే మొదటి వ్యక్తి పితాని బాలకృష్ణ అని పవన్ వెల్లడించారు.

ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. బాలకృష్ణ ఇటీవల నన్ను కలిశారు. రండి మాట్లాడదాం. అని చెప్పా. కానీ, సీటు ఇస్తానని చెప్పలేదు. నేను ఈ రోజు చెబుతున్నా. ఒక మాట చెప్పేటప్పుడు చాలా ఆచితూచి మాట్లాడతా. ఒకవేళ దాని వల్ల నష్టం వచ్చినా పర్వాలేదు.

ఎవరు పార్టీ పెట్టినా, దానికి తరువాయి 2లో..

# పేలిన గ్యాస్ ట్యాంకర్..

- 35 మంది మృతి
- 100 మందికి పైగా గాయాలు
- నైజీరియాలో ఘోర ప్రమాదం
- 'సెమా' చేపట్టిన సహాయక చర్యలు
- భద్రతా ప్రమాణాలను పాటించకపోవడమే కారణాలు



అబుజా: నైజీరియాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గ్యాస్ ట్యాంకర్ పేలడంతో 35 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయాలయ్యాయి. ఆ దేశ అత్యవసర సేవల సంస్థ (సెమా) సహాయక చర్యలు చేపట్టింది. అబుజాలోని లాఫియా-మాకర్ది రోడ్డు వద్ద ఉన్న పెట్రోల్ స్టేషన్ వద్ద ఒక్కసారిగా గ్యాస్ ట్యాంకర్ పేలిందని తరువాయి 2లో..

# నిందలు వేస్తే ఊరుకునేది లేదు

## ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



అమరావతి: ఏపీ ప్రభుత్వం చేపట్టిన దోమలపై దండయాత్ర అట్టర్ ఫెయిల్ అయిందని మరోసారి బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చెప్పుకొచ్చారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. కిందటి ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వైరల్ వ్యాధులు మరింత ఎక్కువయ్యాయి. చంద్రబాబు ఎప్పుడూ సక్సెస్ అవ్వాలనే కోరుకుంటాను అధ్యక్షా. బీజేపీ పైన లేనిపోని నిందలువేసి రాష్ట్ర ప్రజానికానికి.. మాపైన బురదజల్లే తరువాయి 2లో..




# విశాఖ జిల్లా కలెక్టరుకు ఉపాధి హామీ జాతీయ అవార్డు

## రికార్డు స్థాయిలో పని దినాల కల్పన, అభివృద్ధి




విశాఖ సిటీ : ఉపాధి హామీ పథకంలో జాతీయ స్థాయి అవార్డును జిల్లా కలెక్టరు ప్రవీణ్ కుమార్, పూర్వ పథక సంచాలకులు కళ్యాణ చక్రవర్తి స్వీకరించారు. మంగళవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ చేతుల మీదుగా జాతీయ పురస్కారం, ప్రశంశాపత్రాలను స్వీకరించారు. జిల్లాలోని 3 లక్షల 28 వేల జాబ్ కార్డులలోని 5.80 లక్షల మంది వేతనదారులకు 225 లక్షల పనిదినాలను కల్పిస్తూ 2016-17 సం.లో రూ.297.7 కోట్లు, 2017-18 సం.లో రూ.373.45 కోట్లు వేతనాల రూపంలో అందించి జిల్లాను దేశంలోనే ప్రధమ స్థానంలో నిలిపినందుకు జిల్లాను జాతీయ పురస్కారం వరించింది. సం.లో ప్రతీ ఇంటికి 68 రోజుల చొప్పున సగటున పనిదినాలను కల్పించడం జరిగింది. 2016-17 లో 99,722 జాబ్ కార్డుల (కుటుంబాలు) వారు 100 రోజులు పూర్తి చేయగా , 2017-18 లో 81,978 జాబ్ కార్డులు (కుటుంబాలు) 100 రోజులు పూర్తి చేసియున్నారు. ఉపాధి హామీలోని ఈ ముఖ్యాంశంలో విశాఖపట్టణం జిల్లా దేశంలోనే తరువాయి 2లో..

# దళితులు భూములను కాపాడాలని ధర్నా




భీమునిపట్నం : భీమిలి జోన్ పరిదిలో మామిడి పాలెం గ్రామంలో దళితుల భూములు సర్వే నెం 148/1,149/1ల లో సుమారు ఆరు ఎకరాల భూమిని 1962 న నుండి తాత మత్తాతల నుండి దళితులు సాగు చేసుకుంటున్నారు. నాటి నుండి నేటి వరకూ సాగు జేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రక్కనే ఉన్న సర్వే నెం 149 లో సుమారు 0.46 సెంటుల స్థలం ఎం.పి.కె. హరిబాబుకు వున్నాదని దానిని బెస్ చేసుకొని దళితుల సాగు చేస్తున్న భూమిని రాత్రి కి రాత్రి మేము లేనప్పుడు బోల్డోజర్‌తో మా భూమిలో ఉన్న జీడి మొక్కలను, నీలగిరి మొక్కల్ని తిరగేసారని దళితులము కదా మేము ఏమి చేయలేమని మా భూములు దురాక్రమణ చేయడానికి చూస్తున్నారని, అంగ బలం అర్ధబలం తో తమ ప్రభుత్వం అండతో ఈ పనిచేశారని ఆయన వలన మా భూములకు మాకు ప్రమాదం ఉన్నాదని. వెంటనే ఈ విషయం పై ఎంక్వైరీ చేసి మాకు న్యాయం చెయాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో సి.పి.ఎం.నాయుకులు రవ్వ. నరసింగరావు, ఆర్.ఎస్.ఎన్.మూర్తి, దళితులు పాల్గొన్నారు.ఎలక్షన్ డి.టి. సువర్ణాబాయికి వినతి పత్రం ఇచ్చారు.

# సహజరంగుల్లో వినాయకత చవితి చేద్దాం

## కాలుష్య మండలి పిలుపు

విజయనగరం: సహజరంగుల్లో, మట్టివినాయకుడితో స్వచ్ఛంగా వినాయకచవితి జరుపుకోవాలని జిల్లా కాలుష్య మండలి పిలుపునిచ్చింది. ఈ మేరుకు కరపత్రాలను కూడా పంపిణీ చేసింది. చెరువులు, సరస్సులు ఇతర జలాశయాలు రక్షణ, సంరక్షణ మన బాధ్యతగా తీసుకోవలని కోరింది. అసహజరంగులవల్ల వృక్ష, జీవరాశులపై ప్రభావం పడుతోందని అంతుకాకుండా జలకాలుష్య వల్ల ఊపిరితిత్తుల వ్యాధులతో పాటు చర్య, రక్త, కంటి వ్యాధులు వాస్తయని హెచ్చరించింది. స్లాఫ్టర్ ఆఫ్ పారిన్‌లో సిప్సం, గంధకం మెగ్నీషియం రసాయనాలుంటాయని గుర్తుచేసింది. కాడ్మియం, పాదరసం, ఆర్సెనిక్, తగరం, కర్బన్ వల్ల జలవనరులు కలుసితమౌతున్నాయని పేర్కొంది. అలాగే లౌడ్ స్పీకర్ల వినియోగాన్ని కూడా తగ్గించాలని తెలిపింది.

# వైఎస్ఆర్ పార్టీ మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



విజయనగరం: వైయస్సార్ పార్టీ ప్రజాహిత కార్యక్రమాల్లో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను మంగళవారం 35, 36 వార్డుల్లో పంపిణీ చేసింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కె.తవిటిరాజు, పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి కనకల ప్రసాదు చేపట్టారు. అలాగే వినాయకవ్రత కల్పన పుస్తకాలను కూడా ఉచితంగా పంఇపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక అధ్యక్షులు ఆశపువేణు, పార్టీ నాయకులు కాళ్ళ సూరిబాబు, జక్కెన రామారావు, కనకల అప్పలనాయుడు, రమేష్, సన్నిబాబు, ముని శ్రీను, అవనాపు రమణ, రౌతుభాస్కరరెడ్డి కనకల రామారావు, ఎస్.కృష్ణ, ఎస్.రమణ, కె.పాపారావు, రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ అవార్డులకు అవగాహన కార్యక్రమం నిర్వహణ



విజయనగరం: విద్యాసంస్థలు, విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే నైతిక, సామాజిక దృక్పంధం అలవడుతుందని డిప్యూటి డి.ఇ.ఓ కె.ఎల్ నారాయణ అన్నారు. మంగళవారం ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో స్థానిక యూత్ హాస్టల్‌లో యూత్ రెడ్‌క్రకాస్, జూనియర్ రెడ్‌క్రాస్ కార్యక్రమా లపై 2018-19 అవారులకు గాను అవగాహన కార్యక్రమం జరిగింది. సుమారు 50 కళాశాలల, హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు, 90 మంది ప్రిన్సిపల్ మరియు నోడల్ అధికారులు, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. విద్య, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిస్థితులపై అవగాహన, ఇతర శక్తి వనరులు, వాద్యుత్, నీటి ఆదా, విద్యా సంస్థల్లో ఉత్పన్నమైన వ్యర్థపధార్థాల నిర్వహణ, సామాజిక సమస్యల పట్ల ఈ కార్యక్రమం జరిగింది. విద్యా సంస్థలు ప్రణాళికాబద్ధంగా డాక్యుమెంటేషన్ చేసిన పక్షంలో మార్కుల ఆధారంగా ఎవల్యూషన్ చేసి స్వస్థాగతంగా స్వర్ణం, రజిత, తామ్ర పతకాలను గవర్నర్ చేతుల మీదుగా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగతంగా పనిచేసిన నోడల్ అధికారులు (జూనియర్), యూత్ వాలంటీర్లుకు 32 బహుమతులు నాల్గు విభాగాల్లో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.సత్యం, జిల్లా యూత్ కో-ఆర్డినేటర్ ఎస్.వి.సూర్యనారాయణ, మేనేజర్ వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అధికారి డి.గౌరీశంకర్ ఎ.పి.ఆర్.ఓ ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా హిందీ పరీక్షలు

భీమునిపట్నం: దక్షిణ భారత హిందీ ప్రచార సభ చెన్నై ఆధ్వర్యంలో భీమిలి లోని పండిట్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ లో రెండు రోజుల పాటు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రాష్ట్ర భాషా విశారద ఉత్తరాధ్ర - ప్రవీణ మొదలగు పరీక్షలకు 84 మంది కి 82 మంది హాజరయ్యారు అలాగే పరిచయి, ప్రాథమిక, మధ్యమ రాష్ట్ర భాష ప్రవేశ పరీక్షలకు 352 మంది విద్యార్థులు హాజరయ్యారని. పరీక్షల చీఫ్ ఈశ్వరరావు తెలిపారు. ఈ హిందీ పరీక్షలు ఆదర్శ్ హిందీ ప్రేమే మండలి అధ్యక్షులు కె ఎస్ ఆర్ క్రిష్ణారావు ఆధ్వర్యంలో జరిగాయి . ఈ పరీక్షలకు స్కూల్ ఉపాధ్యాయులు సత్తిరాజు విద్యార్దులకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు.

# 13 నుండి రామనారాయణంలో వినాయకనవరాత్రి ఉత్సవాలు

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈ నెల 13వ తేదీనుండి 21వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని దానిలో భాగంగా ప్రతీ రోజూ సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసామని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 13వ తేదీన శృతి, సౌజన్య, సుబ్బలక్ష్మిలచే అన్నమయ్య సంకీర్తనావళి, 14వ తేదీన గీతాంజలి విద్యాసంస్థలు, భవాని మెమోరియల్ స్కూల్ విద్యార్థులచే నృత్యప్రదర్శన, 15వ తేదీన సంగీత్, సత్యనారాయణ, నారాయణలచే భక్తిగీతాంజలి, 16వ తేదీన సింహాచలం నాయుడు పేటకు చెందిన శృంగేరినిలయం విద్యార్థులచే నృత్యప్రదర్శన,17వ తేదీన సాయిలలితా నృత్యకళానికేతన్ వారిచే నృత్యప్రదర్శన, 18వ తేదీన భావన, గాయత్రి, రాజేశ్వరిలచే సంగీత గానామృతం, 19వ తేదీన లార్వెన్స్ స్కూల్ విద్యార్థులచే నృత్యప్రదర్శన, 20వ తేదీన బాబామెట్టకు చెందిన నాట్యాలయ వారిచే నృత్యప్రదర్శన, 21న లయ లాస్య నాట్యాలయ బృందంచే నృత్యప్రదర్శన ఉంటుందని, ప్రతీ రోజూ రాత్రి 7 గంటల నుండి 7 గంటల 30 నిమిషాల వరకు అభయాంజనేయస్వామికి మహాహారతి ఉంటుందని, నాట్యప్రదర్శనల అనంతరం 17వ తేదీన ఇవటూరి నారాయణశర్మచే వినాయక వైభవంపై ప్రవచనం ఉంటుందని, 18వ తేదీ రాత్రి జ్ఞానేశ్వర్ కళ్యాణ్‌చే ప్రవచనం ఉంటుందని అన్నారు. భక్తులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీనివాసరాజు, దేవాలయం అర్చకులు శ్రీహర్ష, ఎం వి రమణ, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# *జనసేనపార్టీ సిద్ధాంతాలు ప్రజలకు చేరువయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలి*



గాజువాక: ప్రజాసమస్యల పరిష్కారానికే జనసేనపార్టీ పుట్టిందని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల వద్దకు పార్టీ శ్రేణులు తీసుకెళ్ళవలసిన అవసరం ఎంతైన ఉందని గాజువాక జనసేనపార్టీ నాయకులు తిప్పల రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తిప్పలరమణారెడ్డి ఆద్వర్యంలో పార్టీశ్రేణులు పెదగంట్యాడ మండలం గొడ్డువానిపాలెం, గొందేశివీది, కందిపిల్లి వీధిలలో ఇంటింటికి వెళ్ళి జనసేన పార్టీ మెనిఫెష్టోను, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు విరించారు. వార్డులో సమస్యలను అడిగితెలుసుకున్నారు. రానున్న ఎన్నికలలో జనసేన పార్టీని గెలిపించి పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. పవన్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలోని ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వంశీ, అప్పారావు, శ్రీకంత్, నాయుడు సుజాతా, ఆనంద్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

కొయ్యూరు : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని, ఉత్సవ నిర్వాహకులు మైక్ సెట్‌కు తప్పనిసరిగా పోలీసులు అనుమతి తీసుకోవాలని ఎస్సై శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం పలు గ్రామాలకు చెందిన ఉత్సవ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఏ గ్రామంలో ఎప్పుడు నిమజ్జనం చేసేదీ పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

## మృత్యుదారి..

మంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కరీంనగర్, హైదరాబాద్ ఆస్పత్రులకు తరలించారు. మరికొందరికి జగిత్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో 25 మంది మహిళలే ఉన్నారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందగానే జగిత్యాల జిల్లా కలెక్టర్ శరత్, ఎస్పీ సింధూ శర్మ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. జగిత్యాల డిపోకు చెందిన ఈ బస్సు కొండగట్టు ఘాట్ రోడ్డు పైకి ఎక్కుతున్న సమయంలో చివరి మూలమలుపు స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి ఒక్కసారిగా లోయలో పడింది. ఈ బస్సు శనివారంపేట నుంచి బయల్దేరినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. మృతిచెందిన వారిలో ఇప్పటివరకు 35 మందిని అధికారులు గుర్తించారు. వారిలో 30 మంది శనివారంపేట, హిమ్మత్‌రావుపేటకు చెందినవారని తెలిపారు. బస్సు డ్రైవర్ శ్రీనివాస్ మృతిచెందగా.. కండక్టర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. మృతదేహాలను జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. అక్కడే శవపరీక్ష నిర్వహించి బంధువులకు అప్పగించనున్నారు. ప్రమాద సమాచారం తెలుసుకొని అక్కడికి చేరుకున్న మృతుల కుటుంబ సభ్యులు, వారి బంధువులు దుఃఖ సంద్రంలో మునిగిపోయారు. వారి ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా దద్ధరిల్లింది.

ప్రయాణికులు డ్రైవర్ వైపు ఒరగడం వల్లే..

70 మందితో వెళ్తున్న ఈ బస్సులో కొందరు ప్రయాణికులు డ్రైవర్ వైపు ఒరగడం వల్లే అదుపు తప్పి ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. ఘాట్‌నుంచి మరో నిమిషంలో ప్రధాన రహదారికి చేరుకునే సమయంలో ఈ ఘోరం జరిగిపోయింది.

బస్సు లోయలో పడటంతో ఊపిరాడక చాలా మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో 25 మంది మహిళలతో పాటు ఏడుగురు చిన్నారులు ఉన్నారు. మృతుల్లో ఎక్కువ మంది పెద్దపల్లి, జగిత్యాల జిల్లా వాసులు ఉన్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక యువకులు సహాయ చర్యల్లో పాల్గొన్నారు. బస్సులో చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు.

శోకసంద్రంగా మారిన కొండగట్టు

జగిత్యాల ఆస్పత్రి వద్ద చికిత్సపొందుతున్న తమ వారిని చూసేందుకు అక్కడికి చేరుకున్న బంధువులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ప్రమాదం సమాచారం తెలియగానే మృతులు, క్షతగాత్రుల బంధువుల జగిత్యాల ఆస్పత్రికి చేరుకున్నారు. తమవారి ఆచూకీ కోసం గాలించారు. చనిపోయిన వారి కుటుంబసభ్యులు, బంధువుల రోదనలతో ఆస్పత్రి వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. ఎప్పుడూ భక్తులతో కళకళలాడే కొండగట్టు పుణ్యక్షేత్రం ఈ దుర్ఘటనతో శోకసంద్రంగా మారింది.

ఘటనపై గవర్నర్, తెలుగు రాష్ట్రాల సీఎంల దిగ్భ్రాంతి

కొండగట్టు బస్సు ప్రమాద ఘటనపై గవర్నర్ నరసింహన్‌తో పాటు తెలంగాణ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాడ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులను ఆదేశించారు.

కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం

బస్సు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ఆపద్ధర్మ సీఎం కేసీఆర్ పరిహారం ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

## విశాఖ జిల్లా కలెక్టరుకు ఉపాధి హామీ జాతీయ అవార్డు

ప్రధమ స్థానం సాధించింది. గ్రామాలలో 1089 కి.మీ.ల సిమెంటు రహదార్లు , 663 అంగన్ వాడీ భవనాలు, 1345 కి.మీ. ఎవెన్యూ ప్లాంటేషన్, 4593 ఎకరాల్లో ఉద్యాన వనాల పెంపకం, 29694 ఫారంపాండ్లు, 20991 ఎకరాల్లో కాఫీతోటలు చేపట్టి విశాఖపట్టణం జిల్లా, దేశంలోనే ప్రధమస్థానం సాధించింది.

## పేలిన గ్యాస్ ట్యాంకర్..

అక్కడి అధికారులు తెలిపారు. నైజీరియాలో ఇటువంటి ప్రమాద ఘటనలు తరుచూ చోటు చేసుకుంటున్నాయి. అక్కడి రోడ్లు సరిగ్గా లేకపోవడం, భద్రతా ప్రమాణాలను పాటించకపోవడం వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి. ఆ దేశంలోని లాగోస్‌లో ఈ ఏడాది జూన్‌లో పెట్రోల్ ట్యాంకర్‌లో మంటలు చెలరేగడంతో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 53 వాహనాలు కాలిపోయాయి. ఈ ఏడాది జనవరిలో మాగోడో ప్రాంతంలో పెట్రోల్ ట్యాంకర్ పేలుడులో 10 మంది మృతి చెందారు. ఈ ఘటనలు మరవక ముందే మరో ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం.

ఈ ఘటనపై సెమా సంచాలకుడు ఉస్మాన్ అహ్మద్ మాట్లాడుతూ... ట్యాంకర్‌లోంచి పెట్రోల్ స్టేషన్ సిబ్బంది గ్యాస్ తీసుకుంటోన్న సమయంలో ఈ పేలుడు సంభవించింది. ఈ ఘటనపై మా సంస్థ దర్యాప్తు చేస్తోంది అని తెలిపారు. ఈ ప్రమాదంలో గాయాలపాలయిన వారిని ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. నైజీరియా సెనేట్ ప్రెసిడెంట్ ఈ ఘటనపై స్పందిస్తూ.. ఇది ఓ భయంకరమైన ఘటనగా అభివర్ణించారు. గాయాలపాలయిన వారిని తాను పరామర్శించానని తెలిపారు.

## నిందలు వేస్తే ఊరుకునేది లేదు

కార్యక్రమంలో బాబు సూపర్ సక్సెస్ అయ్యారు. మరి అక్కడ సక్సెస్ అయినప్పుడు దోమలపై దండయాత్రలో కూడా సక్సెస్ అయితే చాలా సంతోషిస్తాను అధ్యక్షా. అసలు ఈ దండయాత్ర ఎందుకు ఫెయిల్ అయ్యిందో..? ఎక్కడ లోపం వచ్చిందో తెలియట్లేదు గానీ ఇది మాత్రం అట్టర్ ప్లాప్ అయ్యింది అని ఆయన చెప్పుకొచ్చారు.

సీఎం ఫెయిల్..!

మళ్లీ మళ్లీ చెబుతున్నా అధ్యక్షా.. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఫెయిల్ అయ్యారని చెప్పాల్సి వస్తోంది. ఒక్కోసారి ఓడిపోతూ ఉంటాం.. దండయాత్రలు చేసినప్పుడు అన్ని సార్లూ గెలవాలనీ ఏమీ లేదు. అందుకే మళ్లీ ఇంకోసారి దోమలపై డిఫరెంట్ దండయాత్ర చేస్తే తప్పనిసరిగా ఇది కంట్రోల్ అయ్యే అవకాశముంది. సీఎం చంద్రబాబు, మంత్రి యనమల విశాఖలోని కేజీహెచ్‌కు వారానికి ఒకసారి విజిట్ చేయాల్సిన అవసరముంది. కేజీహెచ్‌ను గనుక సరైన రీతిలో చేయలేకపోతే ఈ ప్రభుత్వంలోని హెల్త్ డిపార్ట్‌మెంట్ ఫెయిల్ అయ్యిందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు అని విష్ణు అసెంబ్లీలో వివరించారు.

## జనసేన తొలి అభ్యర్థి పి. బాలకృష్ణ

కులం పేరు ఆపాదిస్తారు. నేను అంబేద్కర్‌ను ప్రేమిస్తాను. ఆయన మహనీయుడు. ఆయన ఆశయాల సాధనకు నా వంతు కృషి చేస్తా. కులాల ఐక్యత అవసరం. ఫలానా కులంలో పుట్టాలని మనం అనుకుని పుట్టలేదు. మన ఆలోచనా స్థాయి మారాలి. పితాని బాలకృష్ణ బలమైన వ్యక్తి. బాగా మాట్లాడతారు. జనసేన పార్టీ తరపు నుంచి బి-ఫారం ఇచ్చే మొదటి వ్యక్తి ఆయనే అని అన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు.




# దోమలు ప్రబలకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచండి



విశాఖపట్నం : దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. మూడవజోన్ 23వ వార్డు ద్వారం వీధిలో మలేరియా వ్యాధిగ్రస్తుని మంగళవారం ఆయన పరామర్శించి వ్యాధికారణం కనుగొన్నారు. విద్యావంతులు, ఉద్యోగులై ఉండి పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధవహించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణం పరిశుభ్రం చేయకపోతే రూ.500 జరిమాన విధించాలని ఆదేశించారు. పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడంతో శ్రీహర్ష ల్యాబ్‌కు రెండు వేలు జరిమాన విధించారు. పరిసరాలలో ఉన్న చికెన్ సెంటర్లు, హోటల్స్, దుకాణదారులు పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా ఓపెన్ పోగులు లేకుండా చూడాలని, ఓపెన్ సైట్స్ ను పరిశుభ్రపరచాలని అవసరం అనుకొంటే జరిమాన విధించాలని పేర్కొన్నారు. తప్పనిసరిగా ప్యాసివ్, ఏక్టివ్ సర్వయిలెన్స్ నిర్వహించాలని తద్వారా పరిశుభ్ర ఆరోగ్యనగరంగా తీర్చిదిద్దాలని ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్‌ను ఆదేశించారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఇ.ఇ గణేష్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, ప్రకాష్, నవీన్‌లు పాల్గొన్నారు.

# మట్టి గణపతినే పూజించండి



పర్యావరణం పరిరక్షణ, కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడంతో పాటుగా వినాయక చవితి సందర్భంగా రసాయన పదార్థాలు కలిసే విగ్రహాల స్థానంలో ప్రకృతి ద్వారా లభించే మట్టితో తయారు చేసే మట్టి వినాయక ప్రతిమలను వుపయోగించాలని అందులో భాగంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న తిత్తి సాయిబల రాం మంగళవారం 25వ వార్డులో మట్టి గణపతి ప్రతిమలను ఉచితముగా పంపిణి చేయడం జరిగింది.

# పెట్రో ధరలు తగ్గించినందుకు సీఎంకు కృతజ్ఞతలు

## ఇది చారిత్రాత్మక నిర్ణయం .. జిల్లా టీడీపీ కార్యవర్గ సభ్యులు



అగనంపూడి: పెట్రో ధరలు తగ్గింపు సామాన్యునికి బతకడానికి ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఒకపక్క కేంద్రం పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించకపోగా మరింత పెంచి సామాన్యుడి ప్రాణాన్ని సైతం తీస్తున్న సంగతి విదితమే. పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడంతో రవాణా వ్యవస్థపై దీని భారం పడుతోందని సామాన్య ప్రజానీకం గగ్గోలు పెడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భారం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇస్తూ పార్లమెంటు సాక్షిగా లీటరుకు 2 రూపాయలు తగ్గిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు.

రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకోవడం ఎంతో గర్వనీయమని జిల్లా టిడీపి కార్యవర్గ సభ్యుడు గంతకోరు అప్పారావు అన్నారు. అగనంపూడి లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గొన్న తాతారావు మాట్లాడుతూ ఈ నిర్ణయం తీసుకోవడం వలన సామాన్య మానవునికి ఇది ఎంతో శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో 56వ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు సింహాచలం, లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీ లక్కరాజు రాము, వి. నరసింగరావు, కోసూరు అర్జున్, కసిపల్లి శ్రీనివాసరావు, కరణం నరేష్, పలకా అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత వినాయక చవితికి ప్రాధాన్యత

## గీతం వైస్‌ఛాన్స్‌లర్ సూచన



సాగర్‌నగర్ : మానవ కార్యకలాపాల కారణంగా దెబ్బతింటున్న ప్రకృతిని పరిరక్షించుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని ముఖ్యంగా భారతదేశంలో అత్యధిక శాతం ప్రజలు ఆనందంగా జరిపే వినాయక చవితి వేడుకలను ప్రమాదకర రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగించకుండా జరపాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు పిలుపునిచ్చారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం మంగళవారం నిర్వహించిన కార్యక్రమం లో మట్టితో తయారయిన వినాయక ప్రతిమలను ఆయన పంపిణీచేశారు. మట్టి ప్రతిమతో, ప్రకృతిలోని అన్ని వృక్ష జాతులతో జరిపే వినాయక చవితి 'ప్రకృతి పరిరక్షణ' దోహద పడగలదన్నారు. ఆర్భాటం కోసం రంగులతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారయిన వినాయక ప్రతిమలు వాడటం వల్ల నిమజ్జనం సమయంతో జలాశయాలు కలుషితం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.వి.రాజగోపాల్, పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ వై.మారుతి, డాక్టర్ బి.పద్మావతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దోమలు నివారణ పై ర్యాలీ



భీమునిపట్నం : పరిసరాలు పరి సుబ్రత ను పాటిస్తే దోమలను అరికట్ట గలమని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి ప్రదాన వైద్యాధికారి దిద్దే సిదార్థ్ కుమార్ అన్నారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా వుండేందుకు పరిసరాలు అన్ని పరిసుబ్రంగా వుంచుకోవాలని స్థానిక ఎగువపేట వద్ద ర్యాలీ నిర్వహించారు. ప్రతీ ఇంటికి ఆశా వర్కర్స్ మలేరియా సిబ్బంది వెళ్లి వారికి దోమలు రాకుండా నీటి తొట్టేలను మూడురోజులకు ఒకసారి ఖాళీ చేసి మళ్లి తాజా గా నీటిని నింపుకోవాలని.ఇంటి ఆవరణలో ఖాళీ కొబ్బరి బొండాలు, వాడి పడివేసిన టైర్లు' వాడకం లేని రుబ్బురోల్లు వుంచరాదని. వివరించారు. ఈ కార్యక్రమం లో భీమిలి జోనల్ కమీషనర్ పి.దుర్గా ప్రసాద్,ఆశా వర్కర్స్ మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 15 ఛలో విజయవాడ

## సిపిఎం ప్రచారం




విశాఖపట్నం: రాష్ట్రంలో ప్రజల ప్రత్యామ్నాయ విధానానికై ఈ నెల 15న విజయవాడలో సిపిఎం, సిపిఐ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు తరలి రావాలని సిపిఎం జోన్ కమిటీ సభ్యులు అనపర్తి అప్పారావు కోరారు. మంగళవారం మద్దిలపాలెం ప్రాంతంలో ఇంటింటికి తిరిగి సిపిఎం, సిపిఐ యొక్క నూతన రాజకీయ ప్రత్యామ్నాయ విధానాలను కరపత్రాలు ద్వారా తెలియజేసారు. రాష్ట్రంలో ప్రజలు, కార్మికులు, కర్షకుల యొక్క సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీలు రెండూ పోరాడుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వ స్థాపన దిశగా సిపిఎం, సిపిఐ పార్టీలు అడుగులు వేస్తున్నాయని, అందులో భాగంగానే రాష్ట్రంలో రెండు బస్ యాత్రలు, పెద్దఎత్తున జిల్లాల వారీ సదస్సులు, బహిరంగ సభలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాయన్నారు. ముగింపుగా 15న విజయవాడలో లక్షల మందితో సభ జరుగుతుందని దీనికి ప్రజలందరూ తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.కృష్ణారావు, చంటి, కె.కుమారి, ఎల్.జె.నాయుడు, ప్రభుదాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ విరమించుకోవాలి




విశాఖ సిటీ: విశాఖ జిల్లాలో ట్రై జంక్షన్ (పరవాడ, గాజువాక, సబ్బవరం మండలాలు)లో 1570 ఎకరాలు, కొమ్మాది, పరదేశిపాలెంలో 150 ఎకరాలు మొత్తం 1720 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ చేయాలని 268, 269 జీవోలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం గత 15 రోజుల నుంచి చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముగ్గురు ఐఎఎస్ అధికారులు ఇదే పనిగా గ్రామాలకు స్వయంగా వెళ్ళి రైతులను ఒప్పించాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. గతంలో కాంగ్రెస్, గత నాలుగేళ్ళ నుంచి టిడిపి విశాఖ జిల్లాలో ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల భూములు లాక్కోవడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ల్యాండ్ పూలింగ్ అంటే డబ్బులు ఇవ్వకుండా భూములను అభివృద్ధి చేసి ఇస్తామని వాగ్దానం ఇచ్చి భూములు ఇవ్వకపోవడం జరిగింది. ట్రై జంక్షన్‌లో ఎకరా తీసుకొని 250 గజాలు ఇస్తామని జీవో ఇచ్చారు. అందువల్ల ల్యాండ్ పూలింగ్ పూర్తిగా ఫ్లాప్ అయ్యింది.

రాష్ట్ర ప్రభుత్వం డి పట్టా దారులకు హక్కులేదని, డి పట్టాదారులు, సాగుబడిదారులు భూముల్విక‌పోతే బలవంతంగా తీసుకుంటామని అధికారులతో బెదిరింపులు చేస్తున్నారు. ఇది చట్టవ్యతిరేకం. జీవించే హక్కు ప్రకారం పేద, దళిత, వృత్తిదారులకు భూములు ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. అంతేగాని బలవంతంగా తీసుకొనే హక్కులేదు.

గత మూడు మాసాల నుంచి పరవాడ ఎమ్మెల్యే, ఎమ్మార్వోలు భూములు ఇవ్వకపోతే మీపై భూ కబ్జా కేసులు పెడతామని రైతులను బెదిరించారు. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే బెదిరించినా భయపడకుండా రైతులు ల్యాండ్ పూలింగ్‌ను వ్యతిరేకించడాన్ని సిపిఎం అభినందిస్తున్నది.

రాష్ట్రప్రభుత్వం తక్షణమే ల్యాండ్‌పూలింగ్ విధానాన్ని ఉపసంహరించాలని సిపిఐ(ఎం) పార్టీ డిమాండ్ చేస్తున్నది.

# *సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ప్రణాళికలు కీలకం*



సాగర్‌నగర్ : సివిల్ ఇంజనీరింగ్ రంగం లో నిర్మాణ బాద్యతలు చేపట్టే వారు ప్రాజెక్టులను విజయంవంతంగా పూర్తి చేయాలంటే ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని ముఖ్యంగా ప్రతి దశలోను సూక్ష్మ అంశాలను సహితం నిర్లక్ష్యం చేయరాదని నగరానికి చెందిన సీనియర్ ఆర్కిటెక్ట్, నిర్మాణ రంగ నిపుణుడు వై.నరసింహరావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం మంగళవారం తేది: నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిర్మాణరంగంలో విజయం సాధించాలంటే సివిల్ ఇంజనీరింగ్ నిపుణులతో పాటు ఆర్కిటెక్చర్ నిపుణులు కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు.కొద్ది పాటి తేడాలున్నప్పటికి సివిల్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ ఒకే విధమైన లక్ష్యాలతో పనిచేసే నైపుణ్యరంగాలని ఆయన పేర్కొన్నారు. నిర్మాణం నాణ్యత, సామర్థ్యం, నిర్మాణ రంగంలోని ప్రమాణాలను సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు చేపడితే ఆర్కిటెక్టలు నిర్మాణాల లోపలి, బయటి రూపురేఖలు నిర్ణయించడంతో పాటు గాలి,వెలుతురు తదితర అంశాలపై దృష్టి సారిస్తూ డిజైనింగ్ అందిస్తారని తెలిపారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ నగర పరిధిలో భుమి విలువ పెరగడంతో అపార్ట్‌మెంట్‌ల నిర్మాణం పెరుగుతోందని అయితే భారీ కట్టడాలకు రక్షిత ప్రమాణాలను అనుసరించడం మంచిదన్నారు. కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.వి.రమేష్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ ఎస్.ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# కంచరపాలెం ఇన్‌ఛార్జి సిఐగా జి.అశోక్ కుమార్



విశాఖ క్రైం: కంచరపాలెం పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ ఇన్‌చార్జ్ సిఐగా జి అశోక్ కుమార్ పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవల నియమించిన కమిషనర్ కాశిబుగ్గ సర్కిల్ నుండి విశాఖ రేంజ్‌లో విఆర్లో ఉన్న అశోక్ కుమార్‌ను కంచరపాలెం సీఐగా బదిలీ అయ్యి ఇక్కడకు వచ్చారు .1998 బ్యాచ్‌కు చెందిన అయన ముఖ్యంగా లాండ్ ఆర్డర్ ,క్రైం ,ట్రాఫిక్ ,పలు రంగాల్లో అనుభవం గల ఈయన ఇది వరకు విశాఖపట్నం 4వ, 3వ పట్టణ భద్రతా పోలీస్ స్టేషన్లో పనిచేసి ఉన్నారు .నగరంలో ఉన్న పోలీస్ స్టేషన్లలోకెల్ల కంచరపాలెం పోలీస్ స్టేషన్ అత్యధిక జనాభా ప్రాంతంగా గల ఈ ప్రాంతములో నేరాలు జరగకుండా నియంత్రణ చేయుటకు ప్రత్యేక చర్యలు చేపడతామని అయన పేర్కొన్నారు.

# మట్టి వినాయకుడ్ని పూజిద్దాం

## టీడీపి 41వ వార్డు అధ్యక్షుడు పెంటకోట త్రినాథ్



కంచరపాలెం: మట్టి వినాయక ప్రతిమలతో పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదని వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలు మట్టి వినాయకుడ్ని పూజిద్దామని టీడీపి 41వ వార్డు అధ్యక్షుడు పెంటకోట త్రినాద్ పిలుపునిచ్చారు .

ఈమేరకు జీవీఎంసీ 41వ వార్డు పరిధి సిద్ధార్థ నగర్ కుమార స్వామి ఆలయ ప్రాంగంణం వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు మేడపాటి కృష్ణా రెడ్డి ఉచితంగా అందించిన మట్టి వినాయక ప్రతిమలను మంగళవారం ఉదయం ఆయన పంపిణీ చేశారు .

కార్యక్రమంలో టీడీపి వార్డు మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పర్యావరణాన్ని కాపాడుకుందాం



విశాఖపట్నం: మనం త్రాగే నీటినీ, సముద్ర జలాలనూ, భూమినీ కాపాడుకుందామనే ఆలోచనతో డాక్టర్ ఎస్.విజయ్ కుమార్ అధ్యక్షతన పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలితో కలసి మట్టితో తయారు చేసిన విత్తన వినాయక ప్రతిమలను విభిన్న ప్రాంతాల్లోనూ, విద్యా సంస్థల్లోనూ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో, భారలోహాలూ, రసాయనాలతో కూడిన రంగులతో రూపొందించిన విగ్రహాలను వినియోగించడం ద్వారా కలిగే హానిని నివారిద్దామని నగరంలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. వినాయక చవితిని దృష్టిలోనికి తీసుకుని మట్టితోనూ, జీవావరణానికి హాని లేని విధంగా ప్రతిమలు/విగ్రహాలు రూపొందించుకోవాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేయకుండా ఆపాలని కోరుతున్నాం. ఈ విగ్రహాలలో మనం వినాయక పూజకు వాడే పత్రుల విత్తనాలు పెట్టడం జరిగింది. ఈ ప్రతిమలను వినాయక పూజానంతరం ఒక గోళంలో నిమజ్జనం చేయడం ద్వారా మనకు అవసరమైన పత్రిని మనమే పెంచుకోవచ్చని తెలియజేసారు.

ఎపి కాలుష్య నియంత్రణా మండలి ఆర్ ఇ ఇ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 2010 జూన్‌లో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నిమజ్జనం చేసే విగ్రహాల విషయంలో పలు విధానాలను అమలు చేయాలని నిబంధనలను రూపొందిం చిందన్నారు. వాటిని కచ్చితంగా అమలు చేయాలి. జలవనరులకు హాని కలిగించే రంగులు, ఇతరమైన వాటిని వినియోగించకుండా ఆపాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చాలా ప్రాంతాల్లో అత్యధికంగా విగ్రహాలు తయారు చేస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో జిప్సం, సల్ఫర్, ఫాస్పరస్, మెగ్నీషియం వంటివి ఉంటాయి. ఇవన్నీ మానవాళికీ, జీవవైవిధ్యానికీ తీవ్రంగా హాని కలిగిస్తాయి. విగ్రహాల తయారీకి వాడే రంగుల్లో పాదరసం, లెడ్, కేడ్మియం, కార్బన్ వంటివి వుంటాయి. ఈ భారలోహాలు మన నాడీ వ్యవస్థను, కిడ్నీలను నాశనం చేస్తాయి. బుద్ధిమాంద్యం వస్తుంది. ఈ విగ్రహాలను జలవనరుల్లో నిమజ్జనం చేసినపుడు భారలోహాలన్నీ ఆ జలవనరుల్లోనికీ, అందులో ఉండే చేపల శరీరాల్లోకి తద్వారా మన శరీరంలోనికి వచ్చి చేరతాయి. జలవనరుల్లోనికి ఈ వ్యర్థాలు వచ్చి చేరితే మన ఆహార చక్రంలోనికి వచ్చి చేరి మన ఆరోగ్యాన్నే దెబ్బతీస్తుంది. మహారాష్ట్రలోని ప్రధాన నగరమైన పూణేలో అధికార యంత్రాంగం 2006 నుంచి విగ్రహాల నిమజ్జనం వల్ల జలవనరులు కలుషితం కాకుండా పలు ప్రాంతాల్లో చిన్న చిన్న ట్యాంకులు నిర్మించి అందులో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. తర్వాత ఆ నీటిని శుద్ధిచేస్తున్నారు. దీని వల్ల కొంత వరకూ జలవనరులు నాశనంకాకుండా కాపాడగలుగుతున్నారు. ఈ విధానాన్ని మన దేశమంతటా అమలు చేయాలని కోరుతున్నాం. ప్రతిమలు/విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన కుండీలు (ట్యాంకులు) ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. నదులూ, సముద్రాలూ, వాగుల్లోనూ ప్రతిమల నిమజ్జనం చేయరాదు.

# డెంగూ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్‌పిఎమ్ ట్రస్ట్ వైద్య శిభిరంలో నిపుణులు

విశాఖపట్నం : వర్షాకాలంలో తేమ వాతావరణం కారణంగా వర్షపు నీటి నిల్వ వల్ల దోమలు పెరిగి ప్రజలు పెద్ద సంఖ్యలో డెంగూ జ్వరాల బారిన పడుతున్నారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక అగనంపూడి 56వ వార్డులో మంగళవారం ఎమ్‌పిఎమ్ ట్రస్ట్, ఎన్టీఆర్ సేవా సమితి సంయుక్తంగా నిర్వహించిన వైద్య శిభిరంలో నిపుణలు సూచించారు.ఈ వైద్య శిభిరాలకు వచ్చే వారికి చికిత్స అందించడంతో పాటు డెంగు పట్ల తీసుకోవలసిన సురక్షిత విధానాలు తెలియ జేస్తున్నామని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికిల్ సైన్సస్ ప్రధాన వైద్య అధికారి శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా డాక్టర్.ఎం.వి.వి.ఎస్.మూర్తి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం 200 మందికి దంత పరీక్షలు, 220 మందికి కంటి వైద్య పరీక్షలు, 250 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 220 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.



కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు నల్ల.శ్రీనివాస్ రావు, డి.పైడకొండ, జి.అప్పారావు, ఎ.శ్రీనివాస్‌రావు,బి.హనుమంతురావు, ఎమ్.కోటి ట్రస్ట్ నిర్వాహకులు లేళ్ళ కోటేశ్వరావు, ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## సంకీర్ణమే గత్యంతరం

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండు జాతీయ పార్టీలు ఒకదానిని మరొకటి దెబ్బకొట్టే స్థితి కనిపించడం లేదు. ఏ ఒక్క పార్టీ సొంతంగా అధికారం చేపట్టలేదనేది స్పష్టంగా కనబడుతున్నది. దేశమంతటా పరుచుకొని ఉన్న ప్రాంతీయ పార్టీలు నిర్ణయాత్మక శక్తిగా అవతరిస్తాయి. అందువల్ల రెండు జాతీయపార్టీలు వాస్తవిక దృక్పథంతో ఆలోచించాలె. ప్రాంతీయ పార్టీల అవసరాన్ని గుర్తించి సత్సంబంధాలు నెలకొల్పుకోవడమే రాజనీతిజ్ఞత. దేశమంతటా ఎన్నికల వేడి రగులుకుంటున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలు శని, ఆదివారాల్లో జరుగడం ప్రాధాన్యం సంతరించుకున్నది. పార్టీ అంతర్గత చర్చల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించబోయే వ్యూహం గురించి ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తున్నది. వచ్చే లోక్‌సభ ఎన్నికల గురించి కూడా చర్చకు వచ్చిందని చెబుతున్నారు. పార్టీ ఆంతరంగిక ఎన్నికలను వాయిదా వేసి అధ్యక్షుడిగా అమిత్ షా పదవీకాలాన్ని పొడిగించడానికి నిర్ణయించినట్టు కూడా తెలుస్తున్నది. ప్రధాని మోదీ, అమిత్ షా ద్వయం పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో నడిపించబోతున్నదనడంలో సందేహం లేదు. మొదటిరోజు పార్టీ అధ్యక్షుడు అమిత్ షా, రెండవ రోజు ప్రధాని మోదీ ప్రసంగాలు గమనిస్తే ఈ అగ్రనాయకత్వానికి మళ్ళా పార్టీని విజయపథంలో నడిపించగలమనే ధీమా కనబడుతున్నది. గుజరాత్‌లో 31 ఏండ్లు అధికారంలో ఉన్నాం. అధికార కాంక్ష లేదు కనుకనే అధికారంలో ఉండగలిగాం. అధికారం కావాలనుకునేది గద్దెమీద కూర్చోవడానికి, ప్రజలకు సేవ చేయడానికి. అజేయ భారత్, అటల్ (స్థిరమైన) భాజపా స్ఫూర్తితో తాము దేశాభివృద్ధి కోసం కృషిచేస్తామని మోదీ కార్యవర్గ సమావేశంలో అన్నారు. మోదీ నాయకత్వంపై పూర్తి విశ్వా సం ఉన్నట్టు ఇతర నాయకుల మాటలను బట్టి తెలిసిపోతున్నది. మోదీ జనాకర్షణ 2019 ఎన్నికల్లో పార్టీ గెలుపునకు దారితీస్తుందని అమిత్ షా స్పష్టంగా చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రజలు మోదీకి దృఢంగా మద్దతు ఇస్తున్నారని అమిత్ షా పార్టీ సమావేశంలో చెప్పినట్టు ఆ తర్వాత రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్, ఇతర మంత్రు లు, గుజరాత్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులు మొదలైనవారంతా మోదీని ప్రస్తుతించడం గమనార్హం. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి సొంత బలం సంగతెట్లా ఉన్నా కాంగ్రెస్ పార్టీ అత్యంత బలహీనంగా ఉండటం బాగా కలిసొచ్చే అంశం. కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రధానమైన లోపం రాహుల్ గాంధీ నాయకత్వం. బీజేపీ సొంతంగా, ఇతర పార్టీలతో కలిసి 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే, కాంగ్రెస్ పంజాబ్‌తోపాటు మిజోరం వంటి చిన్న రాష్ట్రంలో మాత్రమే సొంతంగా అధికారంలో ఉన్నది. కర్ణాటకలో జేడీఎస్‌తో కలిసి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకున్నది. అయినప్పటికీ బీజేపీ అగ్ర నాయకత్వం తమ విమర్శలను కాంగ్రెస్‌పైనే ఎక్కుపెట్టడం గమనార్హం. బీజేపీ నాయకత్వం మహాఘట్‌బంధన్‌ను, ప్రతిపక్షాలను విమర్శిస్తూనే కాంగ్రెస్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. త్వరలో మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ముఖాముఖి ఎదుర్కొనేది కాంగ్రెస్ పార్టీనే. లోక్‌సభ ఎన్నికలకు కొంచెం ముందుగా వస్తున్న ఈ మూడు అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నది. ఈ మూడు రాష్ట్రాల్లోనే కాకుండా, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఉనికి కాదనలేనిది. ఎంత బలహీనమైనదైనా, పార్లమెంట్‌లో ప్రతిపక్ష హోదాకు తగినన్ని సీట్లు లేకపోయినా జాతీయ పార్టీగా ఎదురునిలిచి ఉన్నది కాంగ్రెస్ పార్టీయే. ప్రతిపక్షాలను పోగు చేసుకొని సవాలు విసురుతున్నది. భారత్ బంద్ పిలుపు ఇచ్చి ప్రతిపక్షాలకు కేంద్ర బిందువుగా మారడానికి ప్రయత్నిస్తున్న ది. అందువల్ల భవిష్యత్తులో కాంగ్రెస్‌ను బలహీనపరచడాన్ని బీజేపీ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంటుంది. ఎన్నికల సమరంలో పాల్గొనే నాయకులకు ధీమా అవసరమే. కానీ ఆత్మవిశ్వాసంతో పాటు ఆత్మ పరిశీలన కూడా అవసరం. ప్రధాన ప్రతిపక్ష బలహీనత ఆధారంగానే గెలుస్తామనుకోవడం బలహీనత అవుతుందే తప్ప బలం కాదు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఒక్కటే లేదు. వివిధ రాష్ట్రాల్లో అనేక ప్రాంతీయ పార్టీలున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ ముఖాముఖి తలపడే రాష్ట్రాలు మరీ ఎక్కువేమీ లేవు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లతోపాటు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా రాష్ట్రాల్లో బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురుగా ఢీకొంటున్నాయి. ఈ ఏడు రాష్ట్రాల్లో ఉన్నది 110 సీట్లు మాత్రమే. వీటిలో గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 104 గెలుచుకున్నది. అంటే కాంగ్రెస్ బలహీనతపై ఆధారపడి లబ్ధి పొందే సీట్లు ఎక్కువగా లేవు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ బొటాబొటిగా గెలిచినప్పటికీ, తీవ్రమైన వ్యతిరేక తను అధిగమించ వలసి వచ్చింది.

# నగరమంతా పరిశుభ్రత ప్రతిబింబించాలి

- కోటవీధి ఫెర్రీరోడ్‌లో మలేరియా వ్యాధిగ్రస్తునికి పరామర్శ
- పాడైపోయిన బడ్డీలను తొలగించండి
- ఫెర్రీరోడ్డులో చెత్త, పనికిరాని చెక్కలను తక్షణం తొలగించండి
- టాయిలెట్స్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్
- కోటవీధి అంగన్‌వాడీ, జిమ్‌ల, స్థలాల పునరుద్ధరణ
- ప్రతి 15 రోజులకొకసారి మేన్‌హోల్స్ తెరవండి
- కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : నగరమంతా పరిశుభ్రత గోచరించేలా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. జోన్-3 కోటవీధి ఫెర్రీరోడ్‌లో మలేరియా వ్యాధిగ్రస్తుని పరామర్శించారు. ప్రతిసంవత్సరం సెప్టెంబరులో మలేరియా వ్యాధి సోకుతోందని వివరించగా, పూర్తి కోర్సు వాడాలని కమిషనర్ పేర్కొన్నారు. ఫెర్రీ రోడ్‌లో పాడైపోయిన కర్ర బడ్డీలను తొలగించి పరిశుభ్రం చేయాలని కోరారు. రోడ్డుపై, రోడ్డు ప్రక్కన, ఖాళీ స్థలాలలో, పెరట్లో షెడ్స్‌పై ఎటువంటి చెత్త, సామాన్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ఫెర్రీ రోడ్డులో మరుగుదొడ్ల ప్రక్కన చెత్త, చెక్కలు పాడుపడి ఉన్నందున తక్షణం వాటిని తొలగించాలని పేర్కొన్నారు. టాయిలెట్స్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానికుల విజ్ఞప్తి మేరకు అంగన్‌వాడి కేంద్ర ఆట స్థలం, జిమ్, ఖాళీ గ్రౌండ్‌లను బాగుచేసి ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా అందుకు అంగీకారం తెలిపారు. అదేవిధంగా ప్రతి 15 రోజులకు ఒకసారి మేన్‌హోల్స్ తొలగించి మురుగు ప్రవహించేలా చూడాలని పేర్కొన్నారు.

**పిల్లలకు వాలీబాల్స్ బహూకరణ** : ఫెర్రీ వీధిలో ఆడుకొంటున్న ఇద్దరు బాలలు సార్ మాకు బంతులుకొని పెట్టరూ అని కమిషనర్‌ను కోరగా, వారి ఆసక్తిని గమనించి వెంటనే వారికి రెండు వాలీబాల్స్ కొని పెట్టాలని ఆదేశించారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఇ.ఇ గణేష్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, ప్రకాష్, నవీన్‌లు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రసంశనీయం

## విజెఎఫ్‌లో ఘనంగా వినాయక ప్రతిమలు పంపిణీ




విశాఖపట్నం: సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రసంశనీయమని సెంచూరియన్ యూనివర్శిటీ వీసీ ఆచార్య జిఎస్ఎన్.రాజు కొని యాడారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో మంగళ వారం ఇక్కడ విజెఎఫ్ వినోద వేదికలో జర్నలిస్టులకు మట్టి వినాయక విగ్రహాలు, వ్రత కల్పాలు, పూల, పండ్లు మొక్కలు అతిధులు చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వీసీ రాజు మాట్లాడుతూ నిరంతరం సమాజం కోసం పాటుపడుతున్న జర్నలిస్టులు అభినందనీయవ ఎన్నారు. అన్ని పండుగలతో పాటు క్రీడలు, విద్య, వైద్యం ఇలా అన్ని రంగాల్లో కూడా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్న వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఇతర ప్రాంతాలకు ఆదర్శనీయమన్నారు. గౌరవ అతిధిగా హాజరైన స్వాతి ప్రమోటర్స్ ఛైర్మన్, టీడీపీ నాయకులు మేడపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ఐదేళుగా నగరమంతా ఉచితంగా వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్నామన్నారు. కాలుష్యరహిత విశాఖను చూడాలన్నదే తమ ముఖ్య లక్ష్యమన్నారు. అందులో భాగంగానే జర్నలిస్టులకు అవసరమైన సహకారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విద్య, వైద్య, ఆరోగ్యంతో పాటు జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే విజెఎఫ్ పాలకవర్గం లక్ష్యమన్నారు. తొలుత విజెఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజు పట్నాయక్ సారథ్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా అతిధులను విజెఎఫ్ పాలకవర్గం ఘనంగా సత్కరించింది. సీనియర్ పాత్రికేయులు బులుసు ప్రభాకర్ శర్మ, పి.నారాయణ్, చింతా ప్రభాకరరావు, చిన్ని కృష్ణ, మురళీకృష్ణతో పాటు పెద్ద ఎత్తున పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కవి సమయం

# పరోపకారం ఇదం పుణ్యం

పరోపకార పుణ్యాయ
పాపాయ పరపీడనం అన్నది ఆర్యోక్తి
నిరంతరం అప్రమత్తతో
మెలగడమే అసలు విజయ రహస్యం
అజాగ్రత్త అపజయానికి సోపానం
పరోపకారమే లక్ష్యంగా బ్రతికే
మానవుడికి అమరత్వం సాధ్యం
రాళ్ళ దెబ్బలు తిన్నా
తియ్యని ఫలాలను అందించే చెట్లు
ఔషధం లాంటి కమ్మని
పాలను ఎల్లెడలా ఇచ్చే గోమాత
పరోపకార తత్వానికి
చక్కని నిదర్శనములు

కవిత రచన:
సి.ప్రతాప్
సెల్ ఫోన్ నెం: 90636 22665

# పంచాంగం

మాసం : భాద్రపద తిథి : తదియ సా.6.48; చిత్త రా.తె.4.52; మ.వ.1.08ల 2.43. | బుధవారం 12-09 -2018

**మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి. **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

## పబ్లిసిటీకే ప్రాధాన్యత ఇస్తున్న

# మున్సిపల్ అధికారులు, పాలకులు



వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

నర్సీపట్నం : మున్సిపాలిటీలో డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలుతున్నా అధికారులు, పాలకులు ఏమి పట్టనట్లు ఉంటున్నారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం వారు దీనికి సంబంధించి ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు పని చేయాల్సింది పోయి విద్యార్థులచేత చేయిస్తూ పత్రికలకు ఫొటోలకి మున్సిపల్ అధికారులు, పాలకులు ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. డెంగ్యూ జ్వరాలు పట్టణంలో అధికంగా ఉన్నాయని, కానీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని, లేనిపక్షంలో మాకు చేతకాదని ఒప్పుకోవాని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, నాయకులు గుడిబండ నాగేశ్వరరావు, మాకిరెడ్డి బుల్లిదొర, రాజబాబు, ఎండి భాషా, సిరసపల్లి నాని, ఈశ్వరరావు, బయపురెడ్డి చినబాబు, సురేష్, మర్రా నాగరాజు, పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా పేదలకు వరం



చంద్రన్న బీమా పంపిణీ చేస్తున్న మంత్రి సతీమణ

గొలుగొండ : చంద్రన్న బీమా పేదలకు వరం వంటిదని మంత్రి అయ్యన్న సతీమణి సిహెచ్. పద్మావతి అన్నారు. మండలంలో మంగళవారం చోద్యం, కె.మల్లవరం, పప్పుశెట్టి పాలెం, నిమ్మగెడ్డ గ్రామాల్లో చంద్రన్న బీమా లబ్ధిదారులకు నగదు, బాండ్లు పంపిణీ చేశారు. చోద్యంలో ప్రమాదవ శాత్తు మృతిచెందిన మాకిరెడ్డి రాజు కుటుంబానికి రూ.5లక్షల బాండ్లు అందించారు. కె.మల్లం పేటకు చెందిన అప్పికొండ ముసిలి, పప్పుశెట్టి పాలెం గ్రామానికి చెందిన పైల మాణిక్యం, నిమ్మగెడ్డకు చెందిన వాడపల్లి దారమ్మలు ఇటీవల మృతి చెందటంతో వారి కుటుంబాలకు బీమా చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ చిటికెల రాజకుమారి, మండల తెలుగు యువత అధ్యక్షులు బెల్లపు కొండలరావు, వైస్ ఎంపిపి గెడ్డం సత్యసుధ, నాయకులు చిటికెల సాంబమూర్తి, అదపురెడ్డి గోపాలకృష్ణ, చోద్యం మాజీ సర్పంచ్ అదనపురెడ్డి కోమలి, దేవాడ శేషు, వెలుగు ప్రాంతీయ సమన్వయకర్త పోతల రమణ పాల్గొన్నారు.

## పరిశుభ్రత విషయంలో

# అలక్ష్యం వహిస్తే చర్యలు జోనల్ కమీషనర్

భీమునిపట్నం : పరిశుభ్రత విషయంలో అలక్ష్యం వహించే సంస్థలపై కఠినంగా వ్యవహరిస్తామని భీమిలి జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్ తెలిపారు. భీమిలి ప్రత్యేక అధికారి ,జివిఎంసి ఎం.ఎస్ ఈ వేణుగోపాలరావు లతో పాటు పలు సంస్థల ను పరిశీలించడానికి తగరపువలస వచ్చారు. ఈ సందర్భంగా రోడ్ల ప్రక్కన,కాల్వలో చెత్త వేసిన, రోడ్లు అపరిశుభ్రంగా ఉంచిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం విద్యాసంస్థలలో మెస్ ల నిర్వహన సక్రమంగా లేకపోవడంతోరూ.45వేలు జరిమానా వసూలు చేశారు.

# చంద్రన్న బీమా పేదలకు ఆసరా



నాతవరం : పేదలకు చంద్రన్న బీమా ఎంతో ఆసరా ఇస్తుందని మంత్రి అయ్యన్న సతీమణి సిహెచ్. పద్మావతి అన్నారు. మంగళవారం మర్రిపాలెం, డి.ఎర్రవరం గ్రామాల్లో చీడిపల్లి స్వామి, సబ్బవరపు ఎల్లయ్య నాయుడు కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సతీమణి మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకం ద్వారా ఇప్పటి వరకు మండలంలో 176 మంది లబ్ధిపొందారన్నారు. రూ.1.04కోట్లు ప్రభుత్వం దీని ద్వారా వీరికి అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ ప్రాజెక్టు చైర్మన్ పారుపల్లి కొండబాబు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



భీమునిపట్నం : తగరపువలస వుయ్ కేర్ యు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 500 మందికి భీమిలి లా అండ్ ఆర్డర్ సబ్ ఇన్ స్పెక్టర్ వాసు నాయుడు ట్రాఫిక్ సబ్ ఇన్ స్పెక్టర్ రామ్ దాస్ చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వాసునాయుడు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో మన పరిసర ప్రాంతాలలో మన వుయ్ కేర్ యు స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు అందరు మన్ననలు పొందుతు మాకు ఇటువంటి అవకాశం కల్పించిన వీరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాకు సహాయ సహ కార్యాలు అందించిన స్వాతి ప్రమోటర్స్ అధినేత క్రిష్ణారెడ్డి కి మణికంఠ స్వీట్స్ నాగరాజు బ్రదర్స్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో అక్కరమాని చినబాబు, ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత జామి అప్పలరాజు వుయ్ కేర్ యు ఏరియా ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి ఎమ్పీపి ఆధ్వర్యంలో గ్రౌండింగ్



అనంతగిరి : మండలంలోని కాశీపట్నం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరిధిలో మంగళవారం గరుగుబిల్లి పంచాయతీ సింగ వరం గ్రామము. 1. కెలాయి గంగమ్మ 2. కివర్ల పంచాయతీ నూకరాజు 3. షీప్ యూనిట్లు కాశీపట్నం బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సురేష్. మరియు వెటర్నరీ డాక్టర్ అనీల్ అనంతగిరి ఎమ్పీపి గుజ్జెల పైడితల్లి ఆధ్వర్యంలో గ్రౌండింగ్ జరిగినవి. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్సు అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### వినాయక చవితికి పోలీసుల అనుమతుల పొందాలి

రావికమతం : ప్రతి గ్రామంలో ఈ నెల 13 జరిగే వినాయక చవితి ఉత్సవాలు చేసే వారు ముందుగా పోలీసులు అనుమతి తీసుకోవాలని కొత్తకోట సిఐ జి.కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాలలో మైక్ సెట్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలన్నారు. ఏ తేదీ నుంచి ఏ తేదీ వరకు వినాయక చవితి ఉత్సవం చేస్తారో తెలియజేయాలన్నారు. నిమజ్జనం ఏ చెరువులో లేదా నదిలో అనే విషయం, నిమజ్జనం యాత్ర జరిగే దారి పోలీసు వారికి ముందుగానే తెలియపరచాలన్నారు. వినాయక చవితి సందర్భంగా ఎటువంటి అశ్లీల అభ్యంతకర నృత్యాలు గానీ, అల్లర్లు గాని చేయరాదన్నారు పోలీసు వారు తెలిపిన ఉత్తర్వులు అంగీకరిస్తూ కమిటీ వారు పోలీసు వారికి హామీ పత్రాలపై సంతకం విధిగా చేయాలన్నారు. రాత్రి 10 గంటల తరువాత మైక్ సెట్ ఆపియలన్నారు. ఏ విధమైన శబ్దములు చేయరాదన్నారు. మండపం వద్ద విద్యుత్ సరఫరా కొరకు విద్యుత్ శాఖ (ఎపిట్రాన్స్ కో వారి తాత్కాలిక అనుమతి పొందాలన్నారు. మండపం వద్ద, విగ్రహం వద్ద ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరిగినా కమిటీ వారే పూర్తి భాధ్యత వహించాలన్నారు. విగ్రహం వద్ద ఎటువంటి మందుగుండు సామాగ్రి గాని బాంబులు గాని, బాణాసంచ గాని కాల్చారాదన్నారు. ఎవరనా చట్టవిరుద్దమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### పోలీసులు అనుమతితో ఉత్సవాలు నిర్వహించాలి

యలమంచిలి రూరల్ : వినాయక ఉత్సవాలకు పోలీసులు అనుమతి పొందాలని యలమంచిలి సిఐ కెకెవి.విజయనాథ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మైక్ ఏర్పాటుకు పర్మిషన్ పొందాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు మాత్రం ప్రజాజీవనానికి ఆటంకం లేకుండా చూడాలన్నారు.

File No. REV-ULCOSLM(NOC)/219/2018-SA3(ULC3)-VSKPCO

ఎస్.ఎల్.నెం.499/2018/ సీ.స.
తేదీ: 31/08/2018

జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటెంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్
విశాఖపట్నం

### పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ బూరగడ్డ రఘునందన తండ్రి వెంకటేశ్వరరావు గారు ఈ క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము |
|---|---|---|
| మర్రిపాలెం | 120/1 | 176 చ.గ. |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినముల లోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**G.SRIJANA**
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము
విశాఖపట్నం

## దోమలపై దండయాత్రలో భాగంగా విద్యార్థులకు వ్యాధులపై అవగాహన



అనంతగిరి : మండలంలో కొండిబ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాటశాల మరియు నడిమివలస మండలపరిషత్ పాఠశాలల ఆధ్వర్యంలో వేరేవేరు కార్యక్రమంలోభాగంగా విద్యార్థులకు వ్యాధులపైఅవగాహన కార్యక్రమం మంగళవారం వారివారి పాఠశాలలో నిర్వహించారు. అలాగే దండయాత్రకార్యక్రమంలో భాగంగా ర్యాలీలు,మానవహారం నిర్వహించి విద్యార్థులకు బుతువుల వారి వ్యాధులపై విద్యార్థులకు నరాజి మల్లేష్,రాంప్రసాద్ లు అవగాహనచేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆంథోని ఉన్నత పాఠశాలలో డ్రై డే..



కంచరపాలెం : సెయింట్ ఆంథోని ఎయిడెడ్ ఉన్నత పాఠ శాలలో మంగళవారం విద్యార్థులు డ్రై డే పాటిం చారు. ఈమేరకు విద్యార్థులకు కాలానుగుణ వ్యాధుల పట్ల అనగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు..ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని.. దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు సూచనలు చేశారు.విద్యార్థులతో పలు కార్యక్రమాలు చేయించారు. ఎన్. సి. సి అధికారి అంథోని పాల్, విద్యార్థులు పాఠశాల ఆవరణలో చెత్త చెదారాలను తొలగించారు. సహాయ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు జూలియన్, సూర్యారావు, సంజీవకుమార్, కిషోర్ కుమార్, మధుబాబు, ఆనందరావు, రవికుమార్ జయరాజు,ప్రసాద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టివినాయకుల ప్రతిమల పంపిణీ



గాజువాక: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 49వవార్డు అంబేద్కర్‌కాలనీలో బిఎస్పీ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు పెదరెడ్లనానాజీ ఆధ్వర్యంలో సుమారు 300మంది స్థానికులకు మట్టివినాయక ప్రతిమలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ రంగుపూసిన, ఫైబర్, ప్లాస్టిక్ తదితర పదార్థలతో తయారు చేసినవి వాడడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని దీన్ని గమనించాలని అన్నారు. మట్టి ప్రతిమలు త్వరగా భూగర్భంగాలో కలిసిపోతాయని, దీనివలన పర్యావరణానికి ఎటువంటి ముప్పు వాటిల్లదని అన్నారు. భక్తులందరూ వినాయక చవితినాడు మట్టిప్రతిమలనే పూజించాలని, మట్టివినాయక ప్రతిమలనే నిమజ్జనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు సన్యాసిరావు, కాకి లక్ష్మణరావు, దోమ చిన్నారావు కొమలార వెంకటరావు, లంకసురేష్‌రెడ్డి, నెడిగడ్లరాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్న యువసేన, రక్షా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ చేస్తున్న విజయ్‌బాబు

నర్సీపట్నం : నర్సీపట్నం పరిసర ప్రాంతాలలో మంగళవారం అయ్యన్న యువసేన, రక్ష వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 5 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నర్సీపట్నం పరిధిలో గల పెదబొడ్డేపల్లిలో జెడ్పీ హైస్కూల్, ఎలిమెంట్రీ స్కూల్, సుబ్బరాయుడుపాలెం, జోగినాధుని పాలెం బలిఘట్టం, బయ్యపురెడ్డిపాలెం ఎంపిపి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలను అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్‌బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ్‌బాబు మాట్లాడుతూ ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమం 2009 నుండి ప్రతి సంవత్సరము పలు ప్రభుత్వ పాఠశాలకు పుస్తకాలు పంపిణీ రక్ష వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు రాజాన వంశీతో కలిసి పంపిణీ చేస్తున్నామన్నారు. 2018-19 సంవత్సరంకు గాను ఇప్పటికి 25 పాఠశాలలకు 15000 నోటుపుస్తకాలు, పలకలు, పెన్సిల్స్, మొత్తం 4000 మంది విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు.

## డెంగ్యూ జ్వర బాధితులను పరామర్శించిన జేసి సృజన



భీమునిపట్నం : భీమిలి, తగరపువలస డివిజన్లో జాయింట్ కలెక్టర్ సృజన పర్యటించారు ఇటీవల డెంగ్యూ జ్వరాల తో బాదపడిన బాధితులను ఆమె పరామర్శించారు. భీమిలి మెయిన్ రోడ్ లో విజ్జపు.నిశిత కి డెంగ్యూ జ్వరం వచ్చి తగ్గింది ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరస్థితిని వాళ్ళ తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అలాగే తగరపువలస సంతపేట లో వున్న ఎస్ సురేఖ కి డెంగ్యూ జ్వరం వచ్చి తగ్గింది ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరస్థితిని వాళ్ళ తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో భీమిలి జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్. భీమిలి జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్ తెలిపారు. భీమిలి ప్రత్యేక అధికారి, జివిఎంసి ఎం.ఎస్ ఈ వేణుగోపాలరావు జి.వి. ఎం.సి భీమిలి ప్రత్యేక అధికారులు వు.వి.సూర్య నారా యణ, ఎం.ఎస్ ఈ వేణుగోపాలరావు పాల్గొన్నారు,

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఎస్ఎంసి సన్మానం



అనంతగిరి : మండలంలో కొండిబ పంచాయతీ నడిమివలస గ్రామం లోగల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరాజి మల్లేశ్వరరావుకు గురుపూజ దినోత్సవం నాడు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె బాలాజీ డెప్యూటీ డైరెక్టర్ విజయ్ కుమార్‌ల చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మా ఉపాధ్యాడు అందుకోవడం మా గ్రామానికి పాఠశాలకు ఎంతో గర్వకారంగా ఉందని పాఠశాల యజమాన్య కమిటీ సభ్యులు గ్రామస్థులు విలేకరులకు తెలిపారు.అలాగే మల్లేశ్వరావు మాస్టర్ మాగ్రామ పాటసాలకు రావటంతో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందిస్తున్నారని పాఠశాలభివృద్ధి కూడ ఎంతో ఆహ్లాదకరంగా ఉందని కార్పొరేట్ విద్యకు సమానంగా విద్య అందిస్తున్నారని కొనియాడారు అలాగే వివిధ స్వచ్ఛంధ సంస్థల ద్వారా విద్యార్థి విద్యార్థునులకు ఉచితంగా నోటు పుస్తకాలు వాటర్ ఫిల్టర్ ఉచిత యూనిపం అందిస్తున్నారని ఉపాధ్యుడును ప్రశంసలు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీలు గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రులు సంయుక్తంగా ఉపాధ్యుడు నరాజి మల్లేశ్వరరావు ను సన్మానాకార్యక్రమం నిర్వహించారు. సన్మాన గ్రాహిత మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఈ సన్మానం నాకెంతో ఆనందం వుందని తెలిపారు.

## అచ్యుతాపురంలో బూత్ లెవెల్ అధికారులతో సమావేశం



అచ్యుతాపురం: జనవరి 1, 2019కి 18ఏళ్లు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని యలమంచిలి ఎన్నికల హెచ్‌డిటి జయశ్రీ అన్నారు. మంగళ వారం స్థానిక మండల కార్యాలయ సమావేశపు హాలులో మండలంలోని బూత్‌లెవెల్ అధికారులతో ఆమె ఓటరు జాబితా సవరణలు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త ఓటరు నమోదుకు క్లెయింలు, అభ్యంతరాలు, స్వీకరణ వంటి వాటిపై ఎన్నికల కమిషన్ షెడ్యూలు జారీ చేసిందన్నారు. ఈనెల 1వతేదీ నుండి 30వతేదీ వరకు ఓటరు నమోదు, మార్పులు చేర్పులు చేసు కోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు యలమంచిలి ఎన్నికల డిటి కె.కుమార్ ఉన్నారు.

## ఉచిత కృత్రిమ కాళ్ళు మరియు కేలిపర్స్ అమర్చే శిబిరం



అరకులోయ: విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిగా కాళ్ళు చేతులు లేకుండా ఉన్న వికలాంగులకు అఖిల భారతీయ సమ్మేళన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉచితంగా కృత్రిమ అవయవాలు అందించేందుకు ముందుకు వచ్చారు. వీటిలో భాగంగా అరకులోయలో ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫోరం, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ జర్నలిస్టుల సౌజన్యంతో, స్థానిక బివికె విద్యాలయంలో ప్రచారగోడ పత్రికలు అఖిల భారతీయ అగ్రవాల్ సమ్మేళనం, రాష్ట్ర అధ్యక్షుడు, చంధమల్ అగర్‌వాల్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ విశాఖ మన్య ప్రాంతంలో వున్న దివ్యాంగులకు ఉచిత కృత్రిక కాళ్ళు అమర్చడానికి అన్ని మండలాలలో పర్యటించి గోడ పత్రికల ద్వారా నమోదు చేసుకోవడంలో పత్రికల ప్రకటనల ద్వారా తెలుసుకుని పూర్తి వివరాలతో కూడిన చిరునామా లతో సంప్రదిం చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, గబ్బిర్, అగర్ వాల్ యుజిఎఫ్ నాయ కులు కె.రాము, ఎన్.సత్య నారా యణ, ఎస్.మురళి, ఆంధ్ర ప్రదేశ్ ట్రైబల్ జర్నలిస్టు అధ్యక్షుడు సూర్యారావు, పలువురు సంఘనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్నభీమా పరిహారం పంపిణీ

భీమునిపట్నం : భీమిలి జోన్ 15వవార్డు ,తోటవీధి లో మృతి చెందిన చింతకాయల రాధ(54) భర్త చింతకాయల వెంకట రమణ కు అలాగే 21వ వార్డులో మృతి చెందిన గరికిన ఎల్లయ్య (57) అతని భార్య గరికిన మహాలక్ష్మికి చంద్రన్నభీమా తక్షణ సహాయం ఒక్కరికి ఐదు వేలు చంద్రన్నభీమా తక్షణ సహాయం భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా ఎవరైనా చంద్రన్నభీమా, సాధికార సర్వే చేయించు కోలేని వారు వెంటనే చేయించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమామిత్ర పోతిన..వెంకటలక్ష్మి, చురకల అప్పారావు, కాసరపు.నాగరాజు, నొల్లి రమణ, పెంటపల్లి యోగీశ్వర్రావు, కొక్కిరి అప్పన్న, కామేష్,సత్తరపు శివ, గూడపు రాజు, మట్టా దేవి, పి.నర్సింగరావు పాల్గొన్నార.

## మట్టి ప్రతిమలు వాడండి
### పర్యావరణాన్ని పరిరక్షించండి



విశాఖపట్నం : టౌన్ కొత్తరోడ్డు దరి కెఎన్ఆర్ జ్యూయలర్స్ వద్ద మంగళ వారం మట్టి వినాయక ప్రతిమలను, వ్రత కథ పుస్తకంలను కందుల నాగ రాజు ట్రస్టు ఆధ్వ ర్యంలో ముఖ్య అతిధిగా జాయింట్ పోలీస్ కమిషనర్ నాగేంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్, విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, కెఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కందుల నాగరాజు సుమారు రెండువేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్రకుమార్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలు మాత్రమే వినియోగించి పర్యావరణాన్ని రక్షించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కేదార్‌నాథ్, బద్రీనాథ్, నళినిదేవి, రమాదేవి, రమేష్‌కుమార్, డివిజె.గుప్త తదితరులు పాల్గొన్నారు.

DMK ITI (p)
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

# 16450 కార్డులకు వరద సహాయం కేబినెట్ నిర్ణయం



యానాం: ఇటీవల సంభవించిన వరదలవలన నష్టపోయిన 16450 కార్డులకు తక్షణ సహాయం క్రింద రూ. 3000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు పుదుచ్చేరి కేబినెట్ ఆమోదించినట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. మంగళవారం పుదుచ్చేరిలోని సిఎం కార్యాలయంలో సిఎం వి. నారాయణసామి అధ్యక్షతన కేబినెట్ పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంది. వరద సహాయం రూ. 4000 ఇవ్వాలని కోరగా దానికి గవర్నర్‌తోపాటు ఆర్థిక శాఖలు ఇబ్బందులు ఏర్పడిన నేపథ్యంలో రూ. 3000 ఇవ్వాలని కేబినెట్ ఆమోదం తెలిపింది. అతిత్వరలోనే ప్రజలకు పంపిణీచేయడానికి నిర్ణయం తీసుకున్నారు. గృహ నిర్మాణాల నిమిత్తం ఒకటి, రెండు విడతలలో డబ్బులు తీసుకొని ఇళ్ళ నిర్మాణం పూర్తిచేయనివారు అధిక మొత్తం తీసుకుని కట్ట కుండా ఉన్నవారు అసలుతోపాటు రూ. 3000 అపరాద రుసుం మాత్రమే విధించేలా నిర్ణయం తీసుకుంది. రూ. 35000, రూ. 40000, రూ. 50000 స్కీమ్‌లో ఇల్లు పూర్తిగా పాడైపోయినవారికి తక్షణ దరఖాస్తులు ఇచ్చేలా ఒక కమిటీ పరిశీలన అనంతరం నవంబర్‌లో నూతన గృహ నిర్మాణాలు ఇచ్చేలా నిర్ణంయం తీసుకుంది.

ఈ నెలలో ధరఖాస్తులు ఇవ్వడం అక్టోబర్ నెలాఖరునాటికి ప్రక్రియ పూర్తిచేసి నవంబర్‌లో నూతన రుణాలు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. పోలీసు శాఖ లో పనిచేస్తున్న హెూంగార్డులకు రోజువారి వేతనం రూ. 500 లకు గాను రూ.777 కు పెంచుతూ నింర్ణయం తీసుకున్నారు.

తెలుగు రాష్ట్రాలలో హెూంగార్డులకు అమలవుతున్న అన్ని పథకాల అమలుకు నిర్ణయం ఎన్నికల విధులు నిర్వహిస్తు ఎవరైన చనిపోతే ఆకుటుంబానికి రూ. 10 లక్షలు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. పుదుచ్చేరిలో కూడా వీటిని అమలుచేయాలని మంత్రి మల్లాడి కోరారు. దీంతో నెలకు సుమారు రూ. 8000 పెరగనున్నాయి. కేబినెట్ ఆమోదం అనంతరం ప్రభుత్వం జివో విడుదలచేసి ఈ పథకాన్ని అమలకు తీసుకురానున్నది సావిత్రినగర్‌లో నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్‌కు మత్స్యకార నాయకుడు మాజీ ఎమ్మెల్యే రక్షాహరికృష్ణపేరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భీమ్‌నగర్, యుకెవి నగరులో కట్టిన కల్యాణ మండపానికి బాపు జగజీవన్‌రామ్ పేరుకు క్యాబినెటఎ ఆమోదం తెలిపింది.

## ఇసుక ర్యాంపు వద్ద వ్యక్తిపై దాడి

తాళ్లరేవు: గోవలంక ఇసుక ర్యాంపు వద్ద నిర్వాహకులు వ్యక్తిపై దాడిచేశారు. బాధితుడు వైలూరి కామేశ్వర శర్మ ఈ ఘటనపై కోరంగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. తాను పిల్లంక నుండి ద్విచక్రవాహనంపై తాళ్లరేవు వెళ్తుండగా గోవలంక ఇసుక ర్యాంపు వద్ద ఉదయం ట్రాక్టర్లతో రద్దీగా ఉండటంతో రోడ్డుపై ముందుకు వెళ్ళే అవకాశం లేకుండా పోయిందన్నారు. దీంతో తన వద్ద ఉన్న సెల్‌ఫోన్‌లో రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రాక్టర్లను చిత్రీకరిస్తుండగా ఒక వ్యక్తివచ్చి చేతిలో ఉన్న సెల్‌ఫోన్ లాకొన్ని నెలకేసి కొట్టాడని వాపా యారు. మరికొంతమంది తనపై దౌర్జన్యానికి దిగినట్లు తెలిపారు. తనపై దౌర్జన్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని కోరంగి పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు ఆయన తెలిపారు.

## సొల్లంగిలో విషజ్వరాలు

తాళ్లరేవు: సొల్లంగిపేట పంచాయతీ పరిధిలో విషజ్వరాలు రోజురోజికి అధికమవుతున్నాయి. ఇంటిక్కొకకరు చొప్పున జ్వర పీడితులు ఉన్నారు. ఈ గ్రామంలో ముగ్గురుకి డ్యాంగి వ్యాధి ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ ప్రాంతంలో ఎఎన్ఎం సైతం జ్వరంతో బాధపడుతుండటం గమనాఎర్హం తాళ్లరేవు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెకు ప్రాథమిక వైద్యం అందించారు. జ్వర తీవ్రత మరింత పెరగడంతో హుటిహుటిన మెరుగైన వైద్యం కొరకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని సూచించారు. సొల్లంగి పేటలో రెండు నెలలగా జ్వరాలు అదుపులోకి రావడంలేదు. దోమల నివారణకు చర్యలు తీసుకోకపోతే మరింత ప్రమాదం పొంచిఉందని ఇప్పటికైనా పంచాయతీ వైద్యశాఖాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో నివారణ చర్యలు తీసుకోవలసి అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం అవసరం

పెద్దాపురం : గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయుంచుకోవాలని కాంద్రకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సిహెచ్ ధనలక్ష్మి అన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ అభిమాన కార్యక్రమంలో భాగంగా ఆమె గర్భిణీలకు పలు సూచనలు సలహాలు చేశారు. గర్భిణీలు పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని ప్రభుత్వం మాతా శిశు సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున, ప్రతినెల 9వ తేదీన వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల చేర్పు, తొలగింపులలో జాగ్రత్తలు అవసరం

పెద్దాపురం: ఓటర్లు, చేర్పు, తొలగింపు విషయంలో తగిన జాగ్రత్తలు బిఎల్ఓలు తీసుకోవాలని పెద్దాపురం తహాశీల్దార్ బాల సుబ్రమణ్యం సూచించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి, బూత్ లెవెల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబిత సవరణలో భాగంగా ఈ నెలాఖరు వరకు కొత్తఓటర్ల చేర్పు, తప్పుల సవరణ వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి బి.ఎ.ఎల్.ఒ. ఓటరు లిస్టు ప్రకారం ప్రతి ఇంటికి వెళ్ళి, ఓటరు లిస్టులో ఉన్న ప్రతిఒక్కరు. ఆ ఇంట్లో నివశిస్తున్నది. లేనిది పరిశీలించాలన్నారు. సరైన కారణం లేకుండ ఏ ఓటరుని, ఓటరు లిస్టునుండి తొలగించరాదన్నారు. ఈ సమావేశంలో ఎలక్షన్ డి.టి. కృష్ణ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితులకు రూ. 57601 సహాయం



యానాం: కేరళ వరద బాధితులను ఆదుకునేందుకు యానాం రాష్ట్రీయ స్వయంసేవక్ రూ. 57601 సహాయాన్ని సేకరించిందని ఆర్ఎస్ఎస్ ప్రతినిధి కోలా వెంకట సుబ్రహ్మణ్యం వెల్లడించారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధి రామారావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

యానాంలోని పలువురు వ్యాపారులు, ఉద్యోగులు, ఆర్ఎస్ ఎస్ ప్రతినిధుల నుంచి సేకరించిన సహాయాన్ని జన సంక్షేమ సమితి ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ ఖాతాలో జమచేసినట్లు తెలిపారు. కేరళ వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పలువురు వర్తకుల నుంచి సమకూర్చిన దుస్తులను కేరళ తరలించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వర్తకసంఘ అధ్యక్షులు నల్ల వెంకన్న, ఆర్ఎస్ఎస్ సభ్యులు సూర్య ప్రకాష్, శేఖర్, సతీష్, అరుణ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో సీట్ల భర్తీకి 12న కౌన్సిలింగ్

యానాం: స్థానిక ద్రాక్షారం రోడ్డు మార్గంలోని నేతాజీ సుభాస్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో సీట్ల భర్తీకి బుధవారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ విజయకుమార్ తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్, మెకనిక్ ట్రేడ్‌లలో ఖాళీల భర్తీకి బుధవారం ఉదయం 10 గంటలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. నిరిక్షణ జాబితాలో ఉన్న ఆశక్తిగల అభ్యర్థులు కౌన్సిలింగ్‌కు దృవీకరణ పత్రాలతో నేరుగా హాజరుకావచ్చన్నారు.

## ఏకరూప దుస్తులు పంపిణీ

అన్నవరం: తూ.గో.జిల్లా స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరుధిలోని పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు ఏకరూప దుస్తులను మండల రెవిన్యూ అధికారి శ్రీమతి ఎమ్.సుజాత మరియు మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు చేతులు మీదుగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మాష్టారు శర్మ,ప్రాథమిక పాఠశాలల హెడ్ మాష్టార్లు సుబ్రహ్మణ్యం, ప్రసాద్, రవి మాష్టారు మరియు పాఠశాల కమిటీ చైర్మెన్ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల రెవిన్యూ అధికారి శ్రీమతి ఎమ్.సుజాత స్కూల్ నందు మద్యాహ్న భోజనమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.

## శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థుల డెంగ్యూ జ్వర నివారణ అవగాహన ర్యాలీ





విశాఖపట్నం: విశాఖపట్నంలోని రామా టాకీసుదరి శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల ఆంధ్రాయూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వర నివారణ చర్యలు అనే అంశంపై మంగళవారం కాలేజి నుంచి శ్రీనగర్ మీదుగా సీతమ్మపేట వరకు ర్యాలీని నిర్వహించారు. దీనిలో విద్యార్థిని, విద్యార్థులు వారానికి ఒకసారి నీటి నిల్వలను ఖాళీచేసి "డ్రై డే"ను పాటించాలని, రక్తం త్రాగే "దోమల ఉత్పత్తిని" అరికట్టాలని మరియు డెంగ్యూ వ్యాధులను నివారించండి అనే నినాదాలను చేస్తు ప్రజలకు అవగాహన కలిగే విధంగా సుమారు వంద మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానాకి కళాశాల డైరక్టర్ మూర్తి, అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసురావు, కె. వెంకటేష్, ఎస్ శ్రీనివాసరావు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 34మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



ఆలమూరు : మండలంలోని నర్సిపూడిలో కుట్టు మిషను శిక్షణ పూర్తిచేసిన 34 మంది మైనార్టీ మహిళలకు మంగళవారం ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఒక కార్యక్రమంలో కుట్టు మిషన్లు శిక్షణా సర్టిఫికెట్లను అందజేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా మైనార్టీ కార్పోరేషన్ ఈ.డి. పి.ఎస్. ప్రభాకరరావు మాట్లాడుతూ జిల్లాలో 309 మంది మైనార్టీ మహిళలు ఈ శిక్షణ పొందారని ఇందులో ఆలమూరు మండలంలో 34మంది ఈ శిక్షణ పొందడం విశేషమన్నారు. ఈ శిక్షణా కాలం మూడు నెలలు నెలకు రూ. 500/- లు చొప్పున రూ. 1500/- పారితోషకం అందజేయడం జరుగుతుందన్నారు. రాజమహేంద్ర వరం రూరల్‌లోని బొమ్మూరు ఎన్.టి.ఆర్. నైపుణ్యాభివృద్ధి మహిళా సాధికారత కేంద్రం ద్వారా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆశక్తి గల మహిళలు కేంద్రం కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి, మాజీ ఎ.ఎమ్.సి. ఛైర్మన్ దునే స్వామినాయుడు, మాజీ సర్పంచ్ డెక్కపాటి పాప, ఎంపిటిసి లంక వెంకటరమణ, ఎంపిడిఓ ఎమ్.వి. రమణారావు, సర్పంచ్‌ల సమాఖ్య మాజీ అధ్యక్షులు కొత్తూరి వీరన్ననాయుడు, కార్యదర్శి పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ పండ్లతో అలంకరిస్తున్న జై గణేష్ ఆలయం

### 12వేల ఆపిల్స్‌తో భారీ పాలవెల్లి ఏర్పాటు



పిఠాపురం : గణపతి నవరాత్రులను పురస్కరించుకుని స్థానిక కోటగుమ్మం సెంటర్‌లో ఉన్న జై గణేష్ ఆలయంలో 12వేల ఆపిల్స్ పండ్లతో భారీ పాలవెల్లిని అలంకరిస్తున్నారు. ఈ అలంకరణకు స్థానిక మహిళలు పాల్గొని భక్తి శ్రద్ధలతో అలంకరణలో పాల్గొన్నారు. ఈ నవరాత్రులు పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఆలయంలో ధ్వజారోహణ, అంకురార్పణ, పుణ్యాహవాచనం, స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం చుట్టు ప్రక్కల గ్రామాల నుంచేగాక ఇతర గ్రామాలనుంచి వచ్చిన భక్తులు సుమారు 200 మందికి పైగా గణేష్ మాలాధారణ ధరించారు. నేటి నుండి గణేష్ నవరాత్రులు ప్రారంభమౌతాయని, వినాయకచవితి రోజున ఉదయం స్వామివారికి పాలాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు మహానైవేధ్యం, రాత్రి 7గంటల నుండి భక్తులచే ప్రత్యేకపూజలు, వహనసేవ, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ ఈఓ సిహెచ్.వి. రమణమూర్తి తెలిపారు. ఈ నవరాత్రుల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు అందించి ఆశీస్సులు పొందాలని అర్చకులు తెలిపారు. ప్రతీ ఏడాది ఈ ఆలయంలో గణేష్ నవరాత్రులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుడడంతో పిఠాపురం పరిసర ప్రాంతాల్లోని గణేషుని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పూజలు నిర్వహిస్తుంటారు. ఈ నవరాత్రి సంధర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహిస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

## మిసెస్ ఎవిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డెంగ్యూపై అవగాహన ర్యాలీ




విశాఖపట్నం: మంగళవారం మిసెస్ ఎవిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎ.యు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఆర్‌డి సంపత్ కుమార్ మరియు వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రెండు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు నిర్విహించే డెంగ్యూ జ్వరాలపై అవగాహన ర్యాలీని ఎన్ఎస్ఎస్ యూనిట్స్ దత్తత గ్రామాలైన దిడువ రెల్లివీధి, జబ్బరితోట, ఆశిపాపవీధి, జాలరిపేట వీధుల్లో సుమారు 250 మంది ఎన్ఎస్ఎస్ వాలింటర్ల చేత బహిరంగ ర్యాలీని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కొర్పోరేషన్ ఎపిడి నాగమణి ముఖ్య అతిధిగా విచ్చేసి మరియు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డివి. ప్రకాష్ ఈ ర్యాలీలో పాల్గొని మరియు ఇతర ఎన్ఎస్ఎస్ పిఒఎస్ ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాసరావు, కె. ఇందిరా, ఎ. శ్రీలక్ష్మి, ప్రొఫెసర్ సిహెచ్ ఎంఎస్ కుమారి, జోగారావు, కళాశాల పిడి ఎస్ గోపీకృష్ణ కూడా పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జొన్నాడ విద్యార్థుల ప్రతిభ



ఆలమూరు : ఈ నెల 9న విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్-ఫూ కరాటే పోటీలలో మండలంలో జొన్నాడ విద్యార్థులు పల విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో ఎల్లో బెల్ట్ కటాస్ విభాగంలో సిహెచ్. రాజా శివారెడ్డి ప్రథమస్థానం, స్పారింగ్ జూనియర్స్ విభాగంలో పి.తేజ, వై.అచ్యుత్ కుమార్ ప్రథమస్థానం, డి.వి.ఎన్.రాజు ద్వితీయ స్థానం సాధించారు. అలాగే స్పారింగ్ సీనియర్ విభాగంలో గ్రీన్ బెల్ట్‌లో డి.సందీప్ కుమార్ ప్రథమస్థానం, బ్రౌన్ బెల్ట్‌లో పి.నానిబాబు గ్రాండ్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. వీరికి కుంగ్-ఫూ మాస్టార్ కె.సత్తిబాబు సారధ్యం వహించారు. వీరిని జొన్నాడలో మంగళవారం ఎస్.ఐ. పి.దొరరాజు, జొన్నాడ మాజీ ఉప సర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి, గ్రాండ్ మాస్టార్ టి. అబ్బులు, సీనియర్ మాస్టార్స్ లంకే వెంకటరెడ్డి, పలువురు గ్రామస్తులు అభినందించారు.

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో

## ఓటర్ల నమోదు అధికారిణి సమావేశం



భీమునిపట్నం: స్థానిక తహశీల్దార్ వారి కార్యా లయము లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చీఎ16 మరియు ఓటర్ల నమోదు అధికారిణి కె.బాల త్రిపుర సుందరి సమావేశం నిర్వహించారు . ఓటర్ల సవరణ 2019 యొక్క షెడ్యూల్ ను తెలియజేయటకు పూర్తి స్థాయిలో ఓటర్ల నమోదుకు తీసుకుంటున్న చర్యలను, వివరించారు .ఆమె మాట్లాడుతూ తేది.01.01.2019 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్ నమోదుకు అర్హులని కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహకారాలు అందించవలదినదిగా కోరారు.ఈ సమావేశములో తహసీల్దార్ గంగాధరరావు, ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ సువర్ణభాయ్ మరియు ఎన్నికల సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయుకులు గంటా. నూకరాజు,కాంగ్రెస్ పార్టీ నాయుకులు కదిరి.జగన్, సి.పి.ఎం.నాయుకులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి, సి.పి.ఐ నాయుకులు అల్లు బాబురావు, జనసేన పార్టీ నాయకులు ఆలివర్ రాయ్,అంధ్రచైతన్య పార్టీ నాయుకురాలు కె.సునీత తదితరులు పాల్గొన్నారు .



ప్రముఖ వైద్యులు డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి రాజకీయంలో చేరిన సందర్భంగా మాధవధార మనవసేవే మాధవసేవా అసోసియేషన్ ఫౌండర్ సనపల భాను ప్రకాష్ , సనపల రామన్న, సనపల జయకృష్ణ, సతీష్ కుమార్, పొన్నాడ మాధవ , కంచారణ రవి, సనపల శ్రీకాంత్, గురుగుబెల్లి లక్ష్మణ్ రావు డాక్టర్ పీ.వీ. రమణమూర్తి ని సన్మానించారు.

## వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన సురేంద్ర



అనకాపల్లి : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర మంగళవారం మెయిన్ రోడ్ వద్ద తన నివాసం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసారు. ఈసందర్బంగా సురేంద్ర మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణలో భాగంగా, అందరూ మట్టి వినాయకుడి విగ్రహాలను పూజించాలని కోరారు.

ఈకార్యక్రమంలో వినయక నిమజ్జనోత్సవ కమిటి అధ్యక్షులు ఆడారి కుమారస్వామి, సురేంద్ర మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడ్ని ఆదుకున్న సీతారాం



అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల గ్రామానికి చెందిన వి. ఎన్. వి. ఆచారి అనే కిడ్నీ బాధితుడికి జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం అండగా నిలిచారు. నవయుగ కంపెనీ లో కార్మికుడిగా పని చేసే ఆచారి వ్యాధి కారణంగా ఉద్యోగం వదులుకోవాల్సి వచ్చింది. అప్పటి నుంచి అతని కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వైద్యం చేయించుకోవడానికి కూడా డబ్బులు లేని పరిస్థితుల్లో ఆయన మంగళవారం జనసేన కార్యాలయంలో సీతారాం ను ఆశ్రయించారు. తనకు కిడ్నీ దానం చేసేందుకు తన భార్య సిద్ధంగా ఉందని, ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. దీనికి చలించిన సీతారాం అతని వైద్యానికి అయ్యే 7 లక్షల రూపాయల ఖర్చు భరించేందుకు భరోసా ఇచ్చారు. ఇతరత్రా ఖర్చులు కూడా అధికంగా ఉంటాయి కాబట్టి దాతలు ముందుకొచ్చి సాయం చేయాలని కోరారు. రెండు రోజుల్లో ఆచారిని విజయవాడ తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్పించడమే కాకుండా అవసరమైతే అతని కుటుంబానికి నిత్యావసర వస్తువులు కూడా అందజేస్తామని ఈ సందర్భంగా సీతారాం తెలిపారు.

## వేములపూడి ముమ్మరంగా పారిశుద్యం పనులు కలెక్టర్ పర్యటన తర్వాత మెరుగుపడిన పరిస్థితి

నర్సీపట్నం : వేములపూడిలో మురుగు తొలగింపు కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని గ్రామ ప్రత్యేక అధికారిని జయమాధవి తెలిపారు పంచాయతీ పరిపాలన అధికారి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో భారీ యంత్రాలు ముగింపు చేశారు.

ఇటీవల జిల్లా కలెక్టర్ పర్యటన అనంతరం గ్రామంలో పరిస్థితి మెరుగు పడిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు స్థానికులు తెలియజేస్తున్నారు.

మంగళవారం దోమల పై దండయాత్ర నిల్వ ఉంచిన నీటిని తొలగించడం, గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పూడిక తీత పనులు ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలి



అనకాపల్లి : యల్లయ్యకాలువలో పూడికలను తక్షణమే తొలగించాలని ఆమ్‌ఆద్మీపార్టీ కన్వీనర్ కొణతాల హరనాధ్‌బాబు అన్నారు. ఆగస్టు 10న ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చి మూడవారాలు అయిన స్పందించకపోవడం రైతులపట్ల అధికారులకు ఇంత నిర్లక్ష్యమా అన్నారు. పంటకాలువలో పూడిఃకలను తీయించి చెత్త వేయకుండా వాటిపై మూతలను ఏర్పాటు చేసి రైతులకు అండగా మేమున్నామన్న బరోసా కల్పించవలసిన అధికారులపై పట్టించుకోకపోతే ఏలా అని ప్రశ్నించారు.

తక్షణమే యల్లయ్యకలాలువాలో పూడిక తీత పనులు ప్రారంభించి రైతులను న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మావూరి రవికుమార్, ఆకాసపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గర్బిణీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

రోలుగుంట : గర్భిణీలు, బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పైనా బాధ్యతగా ఎంతో కొంత ఇంటికి పరిసరాలకి ఉపయోగపడేలా చేయాలని రాజేశ్వరి ప్రచారాన్ని చేపట్టారు. గర్భిణీలు, బాలికలు శుభ్రత పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు ఏఎన్ఎం మంజుల ఆశ కార్యకర్త రాము గ్రామస్తులు పాల్గొన్నారు.

# 14 మంది అమరవీరులకు సంస్మరణ

నర్సీపట్నం : అటవీ, వన్యప్రాణుల పరిరక్షణలో అధికారులు,ఉద్యోగులు వ్యూహాత్మకంగా వ్యవహరించాలని డిఎఫ్ఒ డా జి.శేఖర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ అటవీ అమరవీరుల దినాన్ని పురస్కరించుకొని ఆయన అమరులకు దీపం వెలిగించి హారతినిచ్చారు. సంతాప సూచకంగా అధికారులు సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడే క్రమంలో విధి నిర్వహణలో ఉన్న 14 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో చిన్న ఉద్యోగి నుండి అధికారుల వరకు ఉన్నారని చెప్పారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో ఆపరేషన్ చేయాలని, అవసరాన్ని బట్టి రెవిన్యూ, పోలీసు అధికారుల సహాయ సహకారాలు పొందాలన్నారు. అటవీ సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి విధులను నిర్వర్తించవలసి ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారులు ఎం.వి.రమణ, షఫీ, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికీ నవరత్నాలను చేర్చాలి..

మొదటి పేజీ తరువాయి

భాగంగా సమస్యలు, ఇతరత్రా అంశాలు గుర్తించాలన్న జగన్.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల్లోకి వెళ్లేందుకు సమయం తక్కువగా ఉందని, ఇదే ఆఖరి అవకాశం కాబట్టి సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. బూత్ కమిటీతో సమీక్ష చేసుకుని, ఓటర్ల జాబితాలో మార్పులు, సవరణలపై దృష్టి పెట్టాలన్నారు.

లోపాలు గుర్తించి.. వెంటనే సరిదిద్దాలి..

బూత్‌ల సందర్శన మొదటి విడతలో భాగంగా.. పార్టీ నిర్దేశించిన మొదటి 50 బూత్‌ల సందర్శన మొదటి నెలలోనే పూర్తి చేయాలని జగన్ పేర్కొన్నారు. దీంతో పాటుగా నియోజక వర్గాలు, మండలాల్లోని బూత్ మేనేజర్ల, బూత్ కమిటీలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎక్కడ లోపాలు కనిపించినా సరే వెంటనే సరిద్దాలని కోరారు. ప్రతీ 30 నుంచి 35 కుటుంబాలకు ఒక బూత్ కమిటీ సభ్యుడి చొప్పున కార్యక్రమాలు పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.




ప్రతీ ఇంటికి నవరత్నాలను చేర్చాలి..



దివంగత మహానేత వైఎస్సార్ ఆలోచనల నుంచి రూపుదిద్దుకున్న నవరత్నాలు.. పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగేందుకు దోహదం చేశాయని వైఎస్ జగన్ ఆనందం వ్యక్తం చేశారు. ఇంటింటికి నవరత్నాలను చేర్చాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని గుర్తు చేశారు. అలా అయితేనే కపట బుద్ధి గల చంద్రబాబు ప్రలోభాలను అడ్డుకోగలమంటూ వ్యాఖ్యానించారు. ఆయన ప్రలోభాల కంటే.. నవరత్నాలతో ప్రతీ కుటుంబానికి ఎలాంటి మేలు కలుగుతుందనే అంశాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించాలని జగన్ పేర్కొన్నారు. ప్రజలందరి నోళ్లలో నవరత్నాలు నానేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నవరత్నాల ద్వారా జరిగే మేలును వివరిస్తూ రూపొందించిన పోస్టర్‌ను జగన్‌మోహన్ రెడ్డి విడుదల చేశారు. ఈ పోస్టర్ పార్టీ వెబ్‌సైట్‌లో ఉంటుందని, ప్రతీ ఒక్కరూ దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

# విశాఖలో జగన్ పాదయాత్ర దృశ్యమాలిక















# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

## ఈఓ సింఘాల్



తిరుమల: అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలకు తిరుమలగిరి ముస్తాబయింది. ఈ ఏడాది అధికమాసం కారణంగా శ్రీవారికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబరు 13 నుండి 21వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 10 నుండి 18వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాలకి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 13వ తేదీ 5 గంటలకు తిరుమలకు చేరుకొని 6.45 నిమిషాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని ఆయన అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆగమ సలహాదారుల సహల మేరకు రాత్రి వాహన సేవలను 8 గంటలకు మొదలుపెట్టనునట్లు ఆయన పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో అతిముఖ్యమైన ఘట్టమైన గరుడ సేవను 7 గంటలకు ప్రారంభించనున్నట్లు ఈఓ తెలిపారు. బ్రహ్మోత్సవాలలో మొత్తం 4వేల మంది పోలీసుల భద్రత కల్పించానున్నారని ఆయన అన్నారు.

గరుడ సేవ నాడు గ్యాలరీలో ఉన్న భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు ఈఓ తెలిపారు. అన్నప్రసాదం, మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లను అందించే విధంగా చర్యలు తీసుకున్నాం అని ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు.

# మట్టి ప్రతిమలనే పూజించండి

## పర్యావరణానికి హాని కలిగించొద్దు .. కళా ఆసుపత్రి అధినేత డా. రమణమూర్తి



విశాఖ సిటీః వివేకానంద ట్రస్ట్ బిల్డింగ్‌లో ఉత్తరాంధ్ర చర్చ వేదిక ఆధ్వర్యంలో నగరంలోని ప్రముఖ వైద్యశాల కళా హాస్పిటల్ సౌజన్యంతో వన్ టౌన్ ఏరియాలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, వై యస్‌ఆర్‌సిపీ నాయకుడు పైడి వెంకటరమణ మూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి సుమారు 2000 వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళా ఆసుపత్రి అధినేత డా. పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పు కలిగించే రసాయనాలతో తయారు కాబడిన వినాయక విగ్రహాలను పూజించి నిమజ్జనం చేయరాదని అన్నారు. అందువల్ల వాతావరణ, జల కాలుష్యం కలుగుతుందని అన్నారు. ఈ విధంగా పర్యావరణానికి ముప్పు కలిగించడం వినాయక నిమజ్జనం ముఖ్యోద్దేశం కాకూడదన్నారు. ప్రస్తుత రోజుల్లో మట్టి గణపతిని అందరూ పూజించడం నేర్చుకుంటున్నారని, ఈ విషయంలో విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు మంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. మట్టిని తిరిగి మట్టిలో కలపడం పృధ్వీతత్వమని, మట్టి ప్రతిమలను నీటిలో కలపడం ద్వారా జలతత్వం, పూజలో వినియోగించే పత్రిలో దాగి ఉన్న ఆరోగ్య రహస్యాలను తెలియజేయడం వ్రతకల్పంలో ముఖ్యోద్దేశమన్నారు. వినాయక మట్టి విగ్రహాలతో పాటు వినాయక వ్రత కల్పము (పూజా విధానం పుస్తకం) పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చర్చ వేదిక పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ వేణుగోపాల్ ( జనప్రియ ), మరియు వివిధ వార్డుల నాయకులు పాల్గొన్నారు

# పర్యావరణాన్ని కలుషితం కానివ్వకండి



విశాఖపట్నంః బంకమన్నుతో చేసిన గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. అది మనకు పుణ్యప్రదాన్ని, సద్గతిని కలిగిస్తుందని సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ పేర్కొన్నారు. మంగళవారం సీఎంఆర్ సెంట్రల్ మద్దిలపాలెం వద్ద మట్టితో తయారు చేసిన వినాయకప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. ప్రతిమలతో పాటు వినాయకవ్రతకల్ప విధానం పూజ పుస్తకాలను పంపిణీ చేశారు. మట్టి వినాయక ప్రతిమల తయారీకి పెద్ద ఖర్చు అక్కరలేదు. గణపతికి ప్రీతికరమైన పత్రి దూర్వాలు ( గరిక ). ఆకులు, అలములు, కాయలు, పళ్లతో పూజచేస్తే ప్రతీచెందుతాడు వినాయకుడు. కనుక మట్టి వినాయకుడిని పూజించడమే శ్రేష్ఠమని సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ పేర్కొన్నారు. ఈ విషయమై ఇప్పుడిప్పుడే ప్రజలలో అవగాహన పెరుగుతోందని తెలిపారు.

# లాలూకు అస్వస్థత

- చుట్టుముట్టిన అవినీతి కేసులు
- కుమారుల మధ్య అసఖ్యత
- రిమ్స్ వైద్యుల ప్రకటన



రాంచీ: గడ్డి కుంభకోణంలో అరెస్టయి శిక్ష అనుభవిస్తున్న ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ కుంగుబాటులో ఉన్నట్లు రిమ్స్ వైద్యులు తెలిపారు. ఆయనను పరిశీలించిన రిమ్స్ వైద్యుల బృందం కుంగుబాటు ఉన్న విషయం పేర్కొందని, గతంలో చికిత్స పొంది డిశ్చార్జి అయిన ఎయిమ్స్ నివేదికలోనూ ఈ అంశం ఉందని డాక్టర్ ఆర్‌కే శ్రీవాత్సవ పేర్కొన్నారు. మానసిక వైద్య నిపుణులు లాలూ మానసిక స్థితిని పరిశీలిస్తున్నారని, ప్రస్తుతం ఆయనలో ఎలాంటి మార్పు కనిపించలేదని తెలిపారు. మరోవైపు అవినీతి కేసులు ఆయన కుటుంబాన్ని చుట్టు ముట్టడంతోపాటు, కుమారుల మధ్య సఖ్యత లోపించడం కూడా ఆయనను మానసికంగా కుంగదీసిందని కొన్నివార్తా కథనాలు వెలువడ్డాయి. లాలూ వైపు నుంచి తన చిన్న కుమారుడికి మద్దతు లభిస్తుండగా, మంత్రిగా పనిచేసిన ఆయన పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్ యాదవ్‌కు కూడా ప్రజల్లో మంచి పలుకుబడి ఉంది. ఇటీవలే తేజస్వీయాదవ్ బుద్ధగయ నుంచి పట్నా వరకూ బైక్ ర్యాలీ చేపట్టగా, అందుకు ప్రతిగా తేజ్‌ప్రతాప్ యాదవ్ పట్నా నుంచి సితాబ్ దైరా వరకూ పాదయాత్ర చేశారు.

# 40 రోజుల రెక్కీ నిర్వహించి చోరీ

## నిజాం మ్యూజియంలో చోరీకి పాల్పడిన యువకులు అరెస్ట్



హైదరాబాద్: నిజాం మ్యూజి యంలో చోరీ కేసును దక్షిణ మం డల, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా ఛేదించారు. మ్యూజియంలో ఈ నెల 3న ఇద్దరు యువ కులు చోరీకి పాల్పడిన విషయం తెలిసిందే. దీనిపై టాస్క్‌ఫోర్స్, దక్షిణ మండల పోలీసులు సంయుక్తంగా 20 బృందాలను రంగంలోకి దింపి విచారణ చేపట్టారు. మహ్మద్ గౌస్ పాషా అలియాస్ ఖూనీ గౌస్, మహ్మద్ మోబీన్‌ని అరెస్టు చేసి చోరీకి గురైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులను తప్పుదోవ పట్టిచేందుకు నిందితులు వివిధ రకాలు ఎత్తులు వేసినప్పటికీ వాటిని చిత్తు చేసి ఈ భారీ కేసును ఛేదించిన బృందాలను హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ అంజన్ కుమార్ అభినందించారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితులతో పాటు వారి నుంచి రికవరీ చేసిన సొత్తును ప్రవేశపెట్టారు.

నిందితుల్లో ఒకరైన పాషా గతంలో దాదాపు 25చోరీ కేసుల్లో నిందితుడు కాగా.. మోబీన్ కొంతకాలం గల్ఫ్‌లో పనిచేసి ఓ కేసులో కొంత కాలం జైలు శిక్ష అనుభవించాడు. చిన్ననాటి నుంచి స్నేహితులు, దూరపు బంధువులు అయిన ఈ ఇద్దరు యువకులు పక్కా ప్రణాళికతో 40రోజుల ముందే రెక్కీ నిర్వహించి అత్యంత పకడ్బందీగా చోరీకి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు.

ఈ టిఫిన్ బాక్స్‌లోనే తిన్న దొంగ..

దొంగలు ఈ టిఫిన్ బాక్స్‌ను దొంగలించిన అనంతరం ముంబయికి పారిపోయారు. ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌లో బస చేశారు. అయితే ఆ సమయంలో నిందితుల్లో ఒకడు ఆ టిఫిన్ బాక్స్‌లోనే భోజనం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విలువైన వస్తువులను దొంగలు అమ్మడానికి ప్రయత్నించగా దాన్ని కొనే వారు దొరకలేదు. ప్రత్యేక బృందాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. దొంగలు ముంబయిలో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

# జిల్లాకు జాతీయ అవార్డు.... కలెక్టర్‌కు ప్రదానం



విజయనగరం: జిల్లాకు జాతీయ అవార్డు దక్కింది. గ్రామ్ స్వరాజ్ అభియాన్ అమలులో ఈ అవార్డును జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ మంగళవారం న్యూఢిల్లీలో విజ్ఞాన భవన్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయి తీరాజ్ శాఖ మాత్యులు నరేంద్రసింగ్ తోమర్, మరి యు కేంద్ర గ్రామీణ అభివృద్ధి సమాయ మంత్రి శ్రీరాంకృపాల్ యాదవ్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా ఒక్కటే ఈ అవార్డుకు ఎంపికైంది. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న ఏడు పథకాలలో జూన్ 1వ తదేఈ వరకు నూరుశాతం పథకాలను అములు చేసింది విజయనగరం ఒక్కటే. జిల్లాలో 34 మండలాల్లో వెయ్యి మంది జనాభా పైబడిన 651 గ్రామాల్లో ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన క్రింద అర్హులైన అందరికి ఎల్.పి.జి గ్యాస్ కనక్షన్ , అందించడం, సౌభాగ్య ప్రధానమంత్రి ఉజాల యోజన పథకం ద్వారా ఎల్.ఇ.డి.బల్బు అందించడం, సౌభాగ్య పథకం క్రింద అర్హుల ఇళ్ళకు ఉచిత విద్యుత్ కనక్షన్లు ఏర్పాటు, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజనలో అర్హులకు బ్యాంకు ఖాతాలు ప్రారంభించడం, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజననలో అర్హులకు బీమా సౌకర్యం, మిషన్ ఇంద్రధనస్సు క్రింద నూరు శాతం వ్యాక్సినేషన్ వేయడం వంటి పథకాల నూరుశాతం అమలు పరిచినందుకు ఈ అవార్డు వచ్చింది. ఈ అవార్డు ప్రదానోత్సవంలో కేంద్రమంత్రులతో పాటు అధికారులు కూడా పాల్గొన్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# గీతంలో మూడు వారాల శిక్షణకు సింగపూర్ విద్యార్థులు



సాగర్‌నగర్ : దేశంలో తొలిసారిగా విశాఖలో ప్రారంభం అయిన ఫిన్‌టెక్ వేలీని సందర్శించడంతో పాటు గీతం ఫిన్‌టెక్ అకాడమిలో శిక్షణ పొందడం, భారతీయ సంస్కృతి చరిత్రను అద్యయనం చేయడం లక్ష్యంగా 13మంది సింగపూర్ విద్యార్థుల బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యానికి సోమవారం చేరుకుంది.ఈ సందర్భంగా మంగళవారం గీతం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌ను కలిసిన సింగపూర్ విద్యార్థులు, నగ్గీ అన్ పాలిటెక్నిక్ కళాశాల బిజినెస్ అకౌంటింగ్ విభాగం అద్యాపకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ అంతర్జాతీయంగా వివిధ దేశాల సంస్కృతీ, సంప్రదాయాలను అద్యయనం చేయడానికి ఈ తరహ సమ్మేళనాలు అవసరం అన్నారు.

సింగపూర్ అద్యాపకులు పెరకాష్, లిండా మాట్లాడుతూ అంతర్జాతీయ అద్యయన యాత్రలు తమ దేశంలోని విద్యావ్యవస్థలో అంతర్భాగంగా ఉన్నాయన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం, ఇక్కడి అద్యాపకులు, విద్యార్థులతో కలవడం తమ విద్యార్థులకు ఇది రెండవసారి అని తెలిపారు.

గీతం ఫిన్‌టెక్ అకాడమీ డైరక్టర్ లెబిన్‌జాన్సన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ఫిన్‌టెక్ అనుకూల వాతావరణాన్ని, స్టార్టప్ కంపెనీలకు ఇస్తున్న ప్రోత్సాహకాలను, పర్యాటక ప్రాంతాలపై సింగపూర్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు.

## టీడీపీ పథకాలకు ఇంటింటా ప్రచారం



కంచరపాలెంః తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలు సుఖసంతోషాలతో తులతూగాలని రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ మరియు గంకల అప్పారావు 37 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు తెలియేజశారు. మంగళవారం 37వ వార్డు పరిధిలో గల సురేష్ రామ్ నగర్‌లో నగర దర్శిని ( నగర వికాసం) కార్యక్రమం జరిగినది .ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరంగా ప్రజలకు తెలియజేసారు .నిరుద్యోగ యువతీ యువకులకు అక్టోబర్ 2 నుండి 2000 /- రూపాయలు ఇవ్వనున్నారని, డిగ్రీ చదివి నిరుద్యోగంగా ఉన్న యువత దీనికి అర్హులని వారు ఆన్ లైన్ ద్వారాగా మంజూరు చేసుకోవాలని తెలియజేసారు .రాష్ట్రంలో ప్రజలు ఏ ఒక్కరు ఆకలి బాధలతో ఉండకూడదనే ఉద్దేశంతో అన్న కాంటీన్ లద్వారా 5 /- రూపాయలకే భోజనం అందిస్తున్నారని ,ఇంకా కేంద్రం పెట్రోల్ ధరల పెంపుతో ప్రజలను ఇబ్బందిపెడుతుంటే మన రాష్ట్రానికి 2 /- లీటర్ తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవల నారాయణ స్వామి ,బూత్ కన్వీనర్ మొర్థ రాజారావు ,మహిళలు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com